Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
PRAJA TELEVISION
The People's Favour
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 193 | హైదరాబాద్ | శనివారం 06 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# కమలం సైలెంట్ ఆపరేషన్!

## గత ఎన్నికల వ్యూహం అమలు.. క్షేత్రస్థాయిలో కార్యకలాపాలు

- గ్రామీణ యువత టార్గెట్
- కుల సంఘాలను కలుపుకెళ్లే దిశగా అడుగులు
- కాంగ్రెస్.. బీఆర్ఎస్ వైఫల్యాలను ఫోకస్ చేస్తూ..
- వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యం

బెంగాల్ ఎన్నికల తర్వాత నెక్ట్స్ టార్గెట్ తెలంగాణ అంటూ సాక్ష్యాత్తు ప్రధాని నరేంద్రమోదీ చేసిన ట్వీట్‌ను నిజం చేసే దిశగా బీజేపీ అడుగులు వేస్తోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో పట్టు సాధించే దిశగా సైలెంట్ ఆపరేషన్‌కు తెరలేపింది. ఇప్పటికే ఎలాంటి హడావుడి లేకుండా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో భారతీయ జనతా పార్టీ ఒక నిశ్శబ్ద విప్లవానికి తెరలేపింది.



**హైదరాబాద్, జూన్ 05 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

గతంలో తాము జెండా పాతిన దుబ్బాక, హుజూరాబాద్‌లతోపాటు ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల గ్రామీణ ప్రాంతాల్లో కాషాయ దళం ప్రయోగించిన వ్యూహాన్ని ఇప్పుడు ఉత్తర తెలంగాణలో పాటు తమకు పట్టు ఉందని భావిస్తున్న దక్షిణ తెలంగాణలోనూ అమలు చేసేదిశగా కార్యకలాపాలు చేపడుతోంది.

**తటస్థ ఓటర్లపై గురి:** ప్రస్తుతం తెలంగాణ పల్లెల్లో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు, స్థానిక కమిటీల నియామకాలు, వివాదాల చుట్టూ కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తీవ్ర ఆధిపత్య పోరు నడుస్తోంది. ఈ రెండు పార్టీల గ్రూపు తగాదాలతో విసిగిపోయిన తటస్థ ఓటర్లను, ఏ వర్గంలోనూ చేరలేక ఇబ్బంది పడుతున్న సగటు గ్రామీణ యువతను బీజేపీ తన వైపు తిప్పుకుంటోంది. స్థానికంగా ఎవరు గెలిచినా పాత కక్షలు తప్పవు.. అదే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీతో నడిస్తే పొలిటికల్ ప్రొటెక్షన్ ఉంటుంది అనే బలమైన భరోసాను ఇస్తూ కేడర్ నైరాశ్యాన్ని క్యాష్ చేసుకుంటోంది. పెద్దగా ప్రెస్ మీట్లు పెట్టకుండానే, ఊళ్లల్లో ప్రత్యామ్నాయ శక్తులుగా బీజేపీ స్థానిక నాయకత్వం ఎదుగుతోంది. ఉత్తర తెలంగాణ రాజకీయాలను ఎప్పుడూ కుల సమీకరణాలే శాసిస్తాయి. దీనిని

- మిగతా 2వ పేజీలో



# పెండింగ్ ప్రాజెక్టులను 'రన్నింగ్'లోకి మార్చింది భారాస

- రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తట్టెడు మట్టి తీయలేదు
- భారాస శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు

**హైదరాబాద్, జూన్ 05 (ప్రజాతీర్పు)**

గతంలో కాంగ్రెస్ పాలనలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చింది భారాస ప్రభుత్వమని పార్టీ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిలసాగర్ ప్రాజెక్టుల్లో 2014 వరకు కేవలం 27 వేల ఎకరాలే సాగైతే.. భూసేకరణ చేసి, ప్రాజెక్టుల పనులు పూర్తిచేసి.. దాన్ని 6.5 లక్షల ఎకరాలకు పెంచిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్

- మిగతా 2వ పేజీలో

# రాజకీయ దురంధర్..

# సీఎం రేవంత్‌రెడ్డి

## సరికొత్త వ్యూహంతో విపక్షాలు చిత్తు

- పాత టీడీపీ.. బీఆర్ఎస్ ఓటుబ్యాంకుపై గురి
- బీజేపీ.. జనసేన.. టీడీపీ కలిసి రాకుండా కట్టడి
- పవన్ వ్యవహారాన్ని అనుకూలంగా మార్చుకున్న కాంగ్రెస్
- గ్రేటర్ ఎన్నికలకు వ్యూహాత్మక అడుగులు

ఎత్తులకు పై ఎత్తులు వేయడంలో ప్రస్తుత తెలంగాణ రాజకీయాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఓ అడుగుముందు ఉన్నారు. రాజకీయ దురంధ రులుగా భావించే వారిని కూడా పక్కన పెట్టి పక్కా వ్యూహంతో ఆయన ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే వరుస విజయాలతో మంచి జోరు మీద ఉన్న సీఎం రేవంత్ రెడ్డి విశ్వనగరమైన హైదరాబాద్‌పై పట్టు సాధించేందుకు తీసుకున్న ఒక్క నిర్ణయం ఒక దెబ్బకు మూడు పిట్టలు అన్న చందంగా మారింది.

**హైదరాబాద్, జూన్ 05 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

నగరంలోని మూడు కార్పొరేషన్లపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ఇటీవల పవన్ కల్యాణ్ సభ.. ప్రెస్‌మీట్.. ఆ తర్వాత కాంగ్రెస్ నాయకుల స్పందన కాంగ్రెస్‌కే లాభం చేకూరేలా మార్చుకున్నారు.

ప్రొఫెసర్ నాగేశ్వర్ వర్సెస్ పవన్ కళ్యాణ్‌గా ప్రారంభమైన చర్చ, తెలంగాణ రాజకీయాల్లో దుమారం రేపింది. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ సమావేశానికి అనుమతి నిరాకరణ, ఆ తర్వాత వచ్చిన మాటల యుద్ధం మాత్రమేనా? లేక దీని వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంది పుచ్చు కున్న రాజకీయ వ్యూహమా? అన్న చర్చ జరుగుతోంది. ప్రెస్‌మీట్‌లో పవన్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించడం, వెంటనే కాంగ్రెస్ నేతలు ఎదురుదాడికి దిగడం వరుస ఘటనలు మాత్రమే కాదు. రాబో యే గ్రేటర్ హైదరాబాద్ రాజకీయాల దృష్ట్యా ఇవి ఒక ప్రణాళికా బద్ధ మైన రాజకీయ వ్యూహంలో భాగమనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.



**బీజేపీని అడ్డుకునే యత్నం :** త్వరలో జరగనున్న హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పోరేషన్ల ఎన్నికలు కాంగ్రెస్‌కు అత్యంత కీలకం. గత కొన్నేళ్లుగా బీజేపీ నగరంలో బలపడుతోంది. మరోవైపు టీడీపీకి సంప్రదాయ ఆంధ్ర ఓటు బ్యాంక్ ఇంకా పూర్తిగా చెదరిపోలేదు. ఈ పరిస్థితిలో పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన, బీజేపీ, టీడీపీలు కలిసి ఒక రాజకీయ వేదికపైకి వస్తే అది కాంగ్రెస్‌కు

- మిగతా 2వ పేజీలో



# గల్ఫ్‌పై ఇరాన్ దాడి

## ఒమన్ ఇంధన టెర్మినల్‌లో భారీ పేలుడు

### నిలిచిన ముడిచమురు లోడింగ్

పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధం ఉధృతం అవుతోంది. గల్ఫ్ దేశాలపై ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో భీకరదాడులు చేసింది. ఈ క్రమంలో ఒమన్‌లోని మినా అల్ ఫహల్ ఆయిల్ టెర్మినల్‌లో పేలుడు చోటు చేసుకుంది. పెద్ద ఎత్తున అగ్నికీలలు చెలరేగడంతో అధికారులు అప్రమత్తమై ఫైరింజన్లతో మంటలను ఆర్పేశారు. ఇరాన్ డ్రోన్ దాడి కారణంగానే పేలుడు సంభవించి ఉండొచ్చనే అనుమానాలను అధికారులు వ్యక్తం చేశారు.

**మస్కట్, జూన్ 5:**

శుక్రవారం తెల్లవారుజామున ఆయి ల్ టెర్మినల్‌లోని రెండు సింగిల్ బాయ్ మూరింగ్ లోడింగ్ ప్లాట్‌ఫారమ్‌ల మధ్య ప్రాంతంలో ఈ పేలుడు సంభవించింది. దీంతో ఉదయం నుంచి చమురు లోడింగ్‌ను నిలిపివేశారు. సాయంత్రం 4 గంటల తరువాత చమురు లోడింగ్ కొనసాగుతుందని 'పెట్రోలియం డెవలప్‌మెంట్ ఒమన్' ఎక్స్ వేదికగా ప్రకటించింది. కార్యకలాపాలన్నీ కొనసాగుతున్నాయని

- మిగతా 2వ పేజీలో



# బీజేపీకి పీఠం పక్కా

## డబుల్ ఇంజన్ సర్కారుతోనే రాష్ట్రంలో అభివృద్ధి

- హామీల అమలులో సర్కార్ విఫలం
- ధాన్యం కొనుగోళ్లలో అన్నీ ప్రగల్బాలే
- చేతకాక కేంద్రంపై అబాండాలు
- రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్‌రావు

- 2లో



# ఎస్‌యూ57 జెట్‌ను జట్టుగా తయారుచేద్దాం!

## అత్యాధునిక ఐదోతరం స్టెల్త్ విమానం తయారీపై భారత్‌కు పుతిన్ భారీ ఆఫర్

- సంయుక్తంగా దేశీయంగా ఉత్పత్తి చేద్దామని ప్రతిపాదన
- భారత వైమానికదళం బలోపేతానికి కృషిచేస్తామని ప్రతిన

**సెయింట్ పీటర్స్‌బర్గ్, జూన్ 05**

చిరకాల మిత్రదేశం భారత్‌కు తమ శక్తివంతమైన అత్యాధునిక యుద్ధవిమానాలను సైతం ధారాదత్తం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. దీంతో భారత వైమానికదళం మరింత పటిష్టవంతమయ్యేందుకు పుతిన్ భారత్‌కు భారీ ఆఫర్ ఇచ్చారు. రష్యాలో రెండో అతిపెద్ద నగరం సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో అంతర్జాతీయ

- మిగతా 2వ పేజీలో



# మలేషియాకు కేటీఆర్

## ఘన స్వాగతం పలికిన ఎన్నారైలు

**రంగారెడ్డి, జూన్ 05 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) కుటుంబ సమేతంగా మలేషియా రాజధాని కౌలాలంపూర్ వెళ్లారు. మలేషి యా తెలంగాణ అసోసియేషన్ (మైటా), బీఆర్ఎస్ మలేషియా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 6వ తేదీన కౌలాలంపూర్ లో నిర్వహించనున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పాల్గొనేందుకు కేటీఆర్ తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లారు. కౌలాలంపూర్ విమానాశ్రయానికి చేరుకున్న కేటీఆర్ దంపతులకు, వారి కుటుంబ

- మిగతా 2వ పేజీలో



- 2లో

# పాలమూరులో నీ జెండా ఎగరనియ్య

## ఇక్కడి గడ్డ మీద మొలక కూడా ఎత్తనియ్యం

- నీ గుర్తు ఇక మర్చిపో : సీఎం రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్‌ను రెండోసారి అధికారంలోకి తీసుకొస్తా..నీకు చేతనైతే రా చూసుకుందాం
- జడ్చర్ల బహిరంగ సభలో కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్

# పాలమూరులో నీ జెండా ఎగరనియ్య

- ప్రజలు గతంలో ఎంపీగా గెలిపిస్తే వారి కష్టాలను పట్టించుకోలేదని ధ్వజం
- ఎవరి పాలనలో ఏం జరిగిందో చర్చించేందుకు కేసీఆర్ అసెంబ్లీకి రావాలని పిలుపు
- కృష్ణా నీటిపై 60 ఏళ్ల రావణ కాష్టానికి శాశ్వత పరిష్కారం చూపుతామని ప్రకటన
- ఏడాదిలోగా పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ



**మహబూబ్‌నగర్, జూన్ 05 (ప్రజాతీర్పు)**

'పాలమూరు బిడ్డలకు తట్టపని, మట్టిపనే కాదు... అడ్డమొస్తే పండబెట్టి తొక్కి మట్టి కప్పేది కూడా తెలుసు. కేసీఆర్ గుర్తుపెట్టుకో.. నిన్ను ఇక్కడ మొలక కూడా ఎత్తనియ్యం. రాసిపెట్టుకో.. పాలమూరు జిల్లాలో నీ జెండాను ఎగరనియ్యం. గద్దెలు దిగాలె.. దిమ్మెలు కూలాలె. పాలమూరు గడ్డ మీద నీ గుర్తు ఇక మర్చిపో. నీ గుర్తు, నీ ఎమ్మెల్యే ఇక గతమే. భవిష్యత్తులో ఒక్కడిని కూడా గెలవనియ్యను. పాలమూరు గడ్డ నుంచి జడ్చర్ల వేదికగా కేసీఆర్‌కు ఇదే నా సవాల్. నీకు చేతనైతే రా చూసుకుందాం. 1994 నుంచి 2004 వరకు టీడీపీ రెండుసార్లు అధికారంలో ఉంది. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్, 2014 నుంచి 2024 వరకు బీఆర్ఎస్ రాష్ట్రంలో అధికారంలో ఉన్నాయి. రాష్ట్రంలో రెండోసారి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత నాది. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్సే అధికారంలో ఉంటుంది'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రెండో రోజు శుక్రవారం సాగునీటి ప్రాజెక్టుల సందర్శన అనంతరం జడ్చర్లలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. వెనుకబడ్డ పాలమూరు జిల్లాను దేశానికే ఆదర్శ జిల్లాగా అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. పాలమూరు బిడ్డలు ఇచ్చిన ధైర్యంతోనే తాను ఎవరితోనైనా కొట్లాడుతానని స్పష్టం చేశారు. పాలమూరుతో సంబంధం లేకపోయినా ఇక్కడి నుంచి కేసీఆర్‌ను ఎంపీగా గెలిపిస్తే ఇక్కడి కష్టాలు చూడలేదని, కన్నీళ్లు తుడవలేదని ఆక్షేపించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో పెండింగ్‌లో ఉన్న ఒక్క సాగునీటి ప్రాజెక్టును కూడా పూర్తిచేయలేదని సీఎం విమర్శించారు. గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై ఏడాదికి రూ. 5 వేల కోట్లు ఖర్చు చేసినా పదేళ్లలో 30 లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చేవన్నారు.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై, కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనపై చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. 'రెండున్నరేళ్లలో 15 లక్షల రేషన్ కార్డులు, 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు, 45 లక్షల కుటుంబాలకు రూ. 500కే సిలిండర్, 50 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్, ఆర్టీసీలో ఉచిత ప్రయాణానికి రూ. 10 వేల కోట్లు, 67,616 మందికి ఉద్యోగాలు, 25.35 లక్షల మంది రైతులకు రుణమాఫీ, రైతు భరోసా కోసం రూ. 27 వేల కోట్లు, వ్యవసాయం కోసం రూ. 1.56 లక్షల కోట్లు ఖర్చుచేశాం. నీ పేరు కేసీఆర్ అయితే అసెంబ్లీకి రావాలి. ఈ విషయంపై చర్చ చేద్దాం. ఓడితే క్షమాపణ చెప్తా. నువ్వు ఓడిపోతే ఫాంహౌస్‌లో పడుకో. బిల్లా, రంగాలను ఊరిపై వదిలిండు. ఒకడు పొద్దున ప్రెస్‌మీట్ పెడితే, మరొకడు సాయంత్రం ట్విట్టర్‌లో పెడతడు. మీ మధ్యలోనే పొంతన లేదు. మాకు సుద్దులు చెబుతారా?'అని మండిపడ్డారు. 'గోదావరిపై తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టు కడతాం. బీజేపీ నేతలు తమాషా చేయడం కాదు. మహారాష్ట్ర సీఎం చర్చలకు రాకుండా దాగుడుమూతలు ఆడి పారిపోతుండు. మర్యాదగా పట్టుకురండి. ఈ ప్రాజెక్టుతో ఎల్లంపల్లికి 100 టీఎంసీల నీళ్లు తీసుకొస్తాం. కృష్ణా నీటిపై 60 ఏళ్ల రావణకాష్టానికి శాశ్వత పరిష్కారం చూపుతాం. పగోడైనా, పక్క దేశమైనా చర్చలు లేకుండా పరిష్కారం కావు. ఆలీ, పాలీ పంచాయితీకైనా పెద్ద మనిషి కావాలి. నాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నరు. డిసెంబర్‌లోగా పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకు 90 టీఎంసీల కోసం ఎన్‌ఓసీ తీసుకొచ్చే బాధ్యత నాది. మరో రెండున్నరేళ్లలో కృష్ణాపై కొత్త రిజర్వాయర్, బ్రిడ్జి కం బరాజ్ నిర్మాణం చేపడతాం. ఏడాదిలోగా పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తాం'అని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. బహిరంగ సభలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు జి.మధుసూదన్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, మేఘారెడ్డి, వంశీకృష్ణ, వీర్లపల్లి శంకర్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, పలు కార్పొరేషన్ల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి పీఠం పక్కా

**మహబూబాబాద్, జూన్ 05 (ప్రజాతీర్పు)**



అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత అమలులో పూర్తిగా విఫలమైందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్‌రావు చెప్పారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులను చివరి గింజ వరకు కొంటామని ప్రగల్భాలు పలికి, కాంగ్రెస్ ప్రభు త్వం చివరకు కేంద్రంపై అబాండాలు మోపుతోందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన అనేక పథకాలను కేంద్రం ఎక్కడా వివక్ష చూపకుండా అమలుచేస్తున్నదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం లో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని ఆయన అన్నారు. మహబూబాబా ద్ జిల్లా కేంద్రంలో రెండు రోజుల పాటు జరిగే బీజేపీ ప్రశిక్షణ శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రశిక్షణ శిబిరం ప్రాంగణంలో మొక్కలు నాటి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత, బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ప్రభుత్వాల కాలంలో అవినీతి తప్ప ఏమి జరగలేదని, ప్రధాని నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పరిపాలన కాలంలో రాష్ట్రానికి 13 లక్షల కోట్ల రూపాయల నిధులను కేంద్రం కేటాయించిందన్నారు. 600 కోట్ల రూపాయలతో 300 పడకల ప్రభుత్వాసుపత్రి, బీబీనగర్‌లో ఎయిమ్స్, ములుగులో గిరిజన యూనివర్సిటీ, 32 జిల్లాలకు జాతీయ రహదారుల వంటి ఎన్నో అభివృద్ధి పనులను చేసిందని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్, చేవెళ్ల, కామారెడ్డి డిక్లరేషన్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోళ్లపై మంత్రులు తలోమాట మాట్లాడుతున్నారని, వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వానికి సరైన ప్రణాళిక లేదని, నెల రోజులు జాప్యంచేశారని, దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఇప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు పడుతున్న పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలగకుండా వెంటనే ధాన్యం, మొక్కజొన్నలను కొనుగోలు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉంటేనే అభివృద్ధి బాగా జరుగుతుందని, రాష్ట్రంలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాల ని రాష్ట్ర ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. శిక్షణ శిబిరంలో మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుంచి పార్టీ పటిష్టతకు కృషిచేయా లని, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి బీజేపీ రావడం తథ్యమని, అందుకోసం ఇప్పటినుండే కేంద్రం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకువెళ్లి ప్రచారం నిర్వహించాలని ఉద్బోధించారు. జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు, నాయకులు కల్యాణ్ నాయక్, రవి నాయక్, గువ్వల బాలరాజు, కట్ట సుధాకర్ రెడ్డి, ఎడ్ల అశోక్ రెడ్డి, కొండపల్లి శ్రీధర్‌రెడ్డి శిక్షణ శిబిరంలో పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

# గల్ఫ్‌పై ఇరాన్ దాడి

(మొదటి పేజీ తరువాయి)

సంస్థ కూడా తెలిపింది. ఈ పేలుడుపై ఆరా తీస్తున్నట్లు ప్రకటించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చమురు కోసం వచ్చిన వందలాది నౌకలు సముద్రంలో నిలిచిపోయాయి. మస్కట్ సమీపం లో ఉన్న ఈ టెర్మినల్ నుంచి ఒమన్ రోజుకు 8 లక్షల నుంచి 9 లక్షల బ్యారెళ్ల ముడిచమురును ఎగుమతి చేస్తుంది. మీనా అల్-ఫహల్ టెర్మినల్, ఒమన్ అత్యంత ముఖ్యమైన చము రు ఎగుమతి కేంద్రంగా ఉంది. ఈ టెర్మినల్‌లో ఏదైనా జరిగితే అది ముడిచమురు సర ఫరా, ప్రాంతీయ ఇంధన సరఫరాపై కూడా పడే అవకాశం ఉంది. మరోవైపు ఒమన్ సద్రంలోని అమెరికా సైనికనౌకను లక్ష్యంగా చేసుకున్నామని ఇరాన్ ప్రకటించింది.

# సిలిండర్ పేలి ముగ్గురి మృతి

## మిర్యాలగూడలో ఘటన

**నల్లగొండ, జూన్ 05 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

ఉమ్మడి నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో పెను విషాదం చోటుచేసుకుంది. ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో ముగ్గురు కుటుంబసభ్యులు సజీవ దహనం అయ్యారు. అమ్మమ్మ, మనవడు, మనవరాలు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కలాల్‌వాడకు చెందిన చంద్రకళ, సైదులు భార్యాభర్తలు. సైదులు అనారోగ్యం కారణంగా నెలరోజుల క్రితం చనిపోయాడు. చంద్రకళ పెద్ద కూతురు ధనమ్మ భర్త పదేళ్ల క్రితం చనిపోయాడు. దీంతో ధనమ్మ తన ఇద్దరు పిల్లలు లక్ష్మణ్(16), ప్రణతి(14)తో పుట్టింట్లోనే ఉంటోంది. మూడు రోజుల క్రితం ఇళ్లలో పని చేసేందుకు పుణె వెళ్లింది. గురువారం రాత్రి చంద్రకళ.. మనవడు, మనవరాలితో ఇంట్లో నిద్రిస్తుండగా షార్ట్ సర్క్యూట్ అయింది. పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. చుట్టుపక్కల వారు మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ పేలింది. ముగ్గురూ మంటల్లో చిక్కుకుని సజీవ దహనం అయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయకచర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. పోలీసులు మూడు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# ఎస్‌యూ57 జెట్‌ను జట్టుగా తయారుచేద్దాం!

(మొదటి పేజీ తరువాయి)

మీడియా ప్రతినిధులతో భేటీలో పుతిన్ సుదీర్ఘంగా మాట్లాడారు. రష్యా అభివృద్ధిచేసిన ఐదో తరం స్టెల్త్ రకం 'ఎస్‌యూ 57'జెట్‌ను భారత్‌తో కలిసి దేశీయంగా మరింత అధునాతనంగా తీర్చిదిద్దేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని పుతిన్ వెల్లడించారు. "ఎస్‌యూ57 రకం యుద్ధవిమానాన్ని మరింత అధునాతనంగా భారత్‌తో కలిసి, భారత్‌లో తీర్చిదిద్దేందుకు రష్యా సిద్ధంగా ఉంది. నిజానికి ఈ విమానాన్ని మేం సొంతంగా అభివృద్ధిచేశాం. కానీ ఇప్పుడు మిత్రదేశం భారత్‌లో తయారుచేసేందుకు ఆశపడుతున్నాం. ఈ విమానం విషయంలో ఎలాంటి షరతులు విధించదల్చుకోలేదు"అని అన్నారు. "సమీకృత గగనతల రక్షణ వ్యవస్థల అభివృద్ధిలోనూ భారత్‌ను భాగస్వామిగా చేర్చుకోవాలని భావిస్తున్నాం. ఇతర యుద్ధరంగ ఉపకరణాల తయారీని సంయుక్తంగా ఆరంభిద్దాం. దీనిపై ఆలోచిస్తామని భారత్ గతంలోనే మాకు సమాచారం ఇచ్చింది"అని పుతిన్ వెల్లడించారు. పుతిన్ ఆఫర్‌పై విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌దీర్ జైశ్వాల్ స్పందించారు. "రక్షణ రంగ సంబంధం అంశంలో మీకు అదనపు సమాచారం కావాలంటే రక్షణమంత్రిత్వ శాఖనే బదులు ఇవ్వగలదు"అని ఆయన అన్నారు.

### భారత్ వైఖరేంటి?

అంతర్జాతీయంగా మారిన రాజకీయౌగోళిక పరిస్థితులు, ఉక్రెయిన్, పశ్చిమాసియా యుద్ధాలతో భారత్ రక్షణ ఉత్పత్తుల సరఫరాలో తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కొంది. ముఖ్యంగా ఐదో తరం యుద్ధవిమానం కోసం వెతికి విసిగిపోయి చివరకు సొంతంగా తయారుచేయాలని నిశ్చయించుకుంది. ఇందులోభాగంగా ప్రతిష్టాత్మకంగా అత్యాధునిక బహుళార్థ యుద్ధవిమాన(ఏఎంసీఏ) ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. అయితే 2035లోపు ఈ విమానం అందుబా



టులోకి వచ్చే అవకాశాలులేకపోవడంతో పుతిన్ ఆఫర్‌ను భారత్ అంగీకరించే అవకాశాలున్నాయని తెలుస్తోంది.

"చైనా, భారత్ మధ్య సున్నితమైన ద్వైపాక్షిక సంబంధాల్లో రష్యా ఎన్నడూ జోక్యంచేసుకోలేదు. ఇకమీదటా కలగజేసుకోబోం. రెండు దేశాలతో రష్యా సంబంధాలు సహజమైనవి. సరిహద్దు అంశం సహా వివాదాస్పద అంశాలన్నింటినీ ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌లు సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుంటారని ఆశిస్తున్నా. భారత్‌రష్యా బంధం చైనాను ఇబ్బంది పెట్టదు. అలాగే రష్యాచైనా బంధం భారత్‌ను ఇబ్బందిపెట్టదు. భారత్‌పాకిస్తాన్ సరిహద్దు విషయంపై చైనా, రష్యాకు స్పష్టమైన అవగాహన ఉంది. ఇక పాకిస్తాన్ అనేది చైనా కనుసన్నల్లో నిర్ణయాలు తీసుకుంటోందని నేను భావించట్లేను"అని అన్నారు. "భారత్‌రష్యా బంధాన్ని తుంచేయాలని పశ్చిమదేశాలు కుట్రలు పన్నుతున్నాయి. మా బంధం బలహీనమైతే అంతర్జాతీయ అస్థిరతకు దారితీస్తుంది. భారత విదేశాంగ విధానం స్వతంత్రమైంది. భారత్‌తో రష్యా బంధం మరింత బలోపేతానికి కృషిచేస్తున్నాం. ప్రస్తుతమున్న 60 బిలియన్ డాలర్ల వాణిజ్యబంధాన్ని త్వరలో 100 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. వాణిజ్యం, పెట్టుబడులు సహా ఇంధనం, ఫార్మాసూటికల్స్, హైడ్రోకార్బన్ల వంటి కీలక రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంచుకోవాల్సిఉంది.

చక్కటి ఆర్థికాభివృద్ధి సాధిస్తూ భారత్ ప్రపంచంలోని మేటి ఆర్థికవ్యవస్థల్లో ఒకటిగా రాణిస్తోంది. ఈ ప్రగతి ఒక్క రోజులో వచ్చిందికాదు. మోదీ నాయకత్వంలో ఎంతో శ్రమతో భారత్ అద్భుతమైన పురోగతి సాధిస్తోంది. మా రెండు దేశాల మధ్య చిచ్చుపెట్టాలని చూసే దేశాలే చావుదెబ్బ తింటాయి"అని పరోక్షంగా అమెరికాకు చురకలంటించారు. "ప్రధాని మోదీపై కొందరు(అమెరికా) ఒత్తిడిచేస్తున్నారు. ఎవరు ఒత్తిడి చేస్తున్నారనేది అనవసరం. మా దేశాల మధ్య సత్సంబంధాలు ఎప్పటికీ కొనసాగుతాయి. భారత్ మాకు విశ్వసనీయమైన వ్యూహాత్మక భాగస్వామి"అని పుతిన్ ఉద్ఘాటించారు.

### దేవుడికే తెలుసు

2036 ఏడాదిదాకా మీరే అధ్యక్షపీఠంపై కొనసాగుతారా? అని మీడియా అడిగిన ప్రశ్నకు పుతిన్ తనదైన రీతిలో బదులిచ్చారు. నాకు 73 ఏళ్లు. 1999 నుంచి అధికారంలో ఉంటున్నాను. వచ్చే అధ్యక్ష ఎన్నికలపై నాకు ఎలాంటి ఆలోచన లేదు. అప్పటిదాకా ఏమాత్రం ఆరోగ్యంగా ఉంటానో ఆ దేవునికే తెలియాలి. ఇవాళ ఇక్కడ కూర్చున్న మనందరం రేపు, ఎల్లుండి, ఆ తర్వాతి రోజులకు కూడా చేయాల్సిన విధులను నిర్వర్తిస్తామో లేదో ఎవరికీ తెలీదు"అని పుతిన్ వ్యాఖ్యానించారు. పుతిన్ తొలిసారిగా 1999లో ప్రధాని అయ్యారు. తర్వాత అధ్యక్షునిగా, ఆ తర్వాత ప్రధానిగా పనిచేశారు. మళ్లీ అధ్యక్షపీఠాన్ని అధిరోహించారు.

# రాజకీయ దురంధర్.. సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద సవాల్‌గా మారే అవకాశం ఉంది. పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా తెలంగాణలో భారీ ఓటు బ్యాంక్ లేకపోయినా, ఆయనకు ఆంధ్ర మూలాలున్న నగర ఓటర్లలో ప్రభావం ఉంది. ముఖ్యంగా యువత, మధ్యతరగతి వర్గాల్లో ఆయనకు ఉన్న ఆకర్షణ బీజేపీకి అదనపు బలం ఇవ్వగలదు. ఈ కారణంగానే ఆ కూటమి బలపడక ముందే పవన్‌ను రాజకీయంగా డిఫెన్స్‌లోకి నెట్టే ప్రయత్నం జరుగుతోందనే వాదన వినిపిస్తోంది.

### పాత ఓటు బ్యాంకు చీలిక యత్నం

ఇక్కడ రేవంత్ రెడ్డి వ్యూహం మరింత ఆసక్తికరంగా కనిపిస్తుంది. ఒకవైపు ఆయన ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ వంటి కార్యక్రమాల ద్వారా ఆంధ్ర మూలాలున్న ఓటర్లకు సానుకూల సంకేతాలు పంపుతున్నారు. తన టీడీపీ నేపథ్యాన్ని కూడా ఆ వర్గంలో సానుభూతిగా మలుచుకుంటున్నారు. మరోవైపు కాంగ్రెస్‌లోని తెలంగాణ ఉద్యమ భావజాలం కలిగిన నాయకుల ద్వారా కోర్ తెలంగాణ భావోద్వేగాన్ని సజీవంగా ఉంచే ప్రయత్నం చేస్తున్నారు. అంటే ఒకే సమయంలో రెండు భిన్న వర్గాల ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం జరుగుతోంది. ఆంధ్ర ఓటర్లను పూర్తిగా దూరం చేసుకోకుండా, తెలంగాణ అస్తిత్వ రాజకీయాలను కూడా వదులుకోకుండా ముందుకు వెళ్లాలనేది ఈ వ్యూహం సారాంశంగా కనిపిస్తోంది. మొత్తంగా పవన్ వ్యవహారంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేశారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# కమలం సైలెంట్ ఆపరేషన్!

(మొదటి పేజీ తరువాయి)

పక్కాగా అర్థం చేసుకున్న కాషాయ దళం.. మున్నూరు కాపు, పద్మశాలి, యాదవ, గౌడ, ముదిరాజ్ వంటి బలమైన బీసీ సామాజిక వర్గాలతో పాటు దళిత, గిరిజన ఉపకులాల స్థానిక పెద్దలను టార్గెట్ చేసింది. గ్రామంలో ఐదారు కుటుంబాలను లేదా పది ఓట్లను ప్రభావితం చేయగల సామర్థ్యం ఉన్న ఈ కీలక వ్యక్తులను నేరుగా కలిసి కలుపుకుపోతోంది. వారి సామాజిక సమస్యల పరిష్కారానికి తాము ఉన్నామంటూ ఒక సామాజిక అనుబంధాన్ని ముమ్మరంగా పెంచుకుంటోంది. ఈ మైక్రో లెవెల్ ప్లానింగ్ వల్ల పైకి ఓటర్లు సైలెంట్‌గా ఉన్నా, లోపల మాత్రం కాషాయం వైపు లీన్ అవుతున్నారు.

### రైతులపైనా ప్రత్యేక ఫోకస్

గ్రామాల్లో ఉండే యువజన సంఘాలు, డిజిటల్ నెట్‌వర్క్‌లను బీజేపీ లీడర్లు చాకచక్యంగా వాడుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వ పతాక స్థాయి పథకాలు, ఉపాధి అవకాశాలను వివరిస్తూ వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రచారం సాగిస్తున్నారు. అటు వ్యవసాయ రంగంలో స్థానిక రైతు గ్రూపులతో మమేకమవుతూ.. పంటల కొనుగోళ్లు, స్థానిక మౌలిక వసతుల లోపాలను ఎత్తి చూపడంలో సక్సెస్ అవుతున్నారు. ఫలితంగా, యూత్ క్లబ్‌లు, రచ్చబండల దగ్గర పొలిటికల్ డిస్కషన్స్ నెమ్మదిగా బీజేపీకి అనుకూలంగా మారుతున్నాయి.

### బలమైన శక్తిగా ఎదిగేందుకు..

ఈ నిశ్శబ్ద ఆపరేషన్ అంతా తక్షణ హడావుడి కోసం కాదు, రాబోయే సార్వత్రిక ఎన్నికల నాటికి ఉత్తర తెలంగాణను బీజేపీకి బలమైన కోటగా మార్చడమే దీని ప్రధాన లక్ష్యం. కాంగ్రెస్ అధికార బలంతో, బీఆర్ఎస్ పాత క్యాడర్ బలంతో కొట్టుకుంటుంటే.. బీజేపీ ఏకంగా ఓటు బ్యాంక్ పునాదులనే మార్చేస్తోంది. క్షేత్రస్థాయిలో కుల సంఘాల మద్దతు, తటస్థుల భరోసా తోడైతే, రాబోయే రోజుల్లో ఉత్తర తెలంగాణలో బీజేపీ బలమైన శక్తిగా అవతరిస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.



# మలేషియాకు కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులకు ప్రవాస తెలంగాణ ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. స్వాగతం పలికిన వారిలో తుంగ తుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్, మైటా అధ్యక్షుడు తిరుపతి, బీఆర్ఎస్ మలేషియా అధ్యక్షుడు మారుతితో పాటు ఇతర ముఖ్య నేతలు, ఎన్నారైలు ఉన్నారు. కేటీఆర్ రాకతో మలేషియాలోని ప్రవాస తెలంగాణ సమాజంలో సరికొత్త ఉత్సాహం నెలకొంది. రేపు జరగబోయే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు, విజయవంతం చేసేందుకు మైటా, బీఆర్ఎస్ మలేషియా కమిటీలు ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశాయి.

# పెండింగ్ ప్రాజెక్టులను 'రన్నింగ్'లోకి మార్చింది భారాస

(మొదటి పేజీ తరువాయి)



పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం భారాసపై చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు ప్రకటనలో స్పందించారు.పదేళ్ల భారాస పాలనలో ఒక్క పాలమూరులోనే మొత్తంగా 10 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లందించినట్లు తెలిపారు. ఇప్పుడు రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. "కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కృష్ణా నీటి వినియోగం ఎంత జరిగిందనే కనీస అవగాహన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేకపోవడం తెలంగాణకు దురదృష్టకరం. అధికారంలోకి వచ్చి 30 నెలలు దాటింది. ఇంకెప్పుడు ఇరిగేషన్ మీద ప్రిపేర్ అవుతారు? మే 2న తెలంగాణ ఈఎన్సీ (జనరల్) కృష్ణా బోర్డుకు లేఖ రాసింది నిజం. దాని ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ 74.23%, తెలంగాణ కేవలం 25.77% నీటివాటాను వినియోగించుకున్నట్లు చెప్పింది నిజం. 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు, 1,226 గ్రామాలకు తాగునీరు అందించే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేయకుండా పాలమూరుకు సీఎం అన్యాయం చేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ నాయకులు వేసిన కేసులను ఎదుర్కొని.. భారాస ప్రభుత్వం ప్రాజెక్ట్ పనులను పరుగులు పెట్టించింది. పాలమూరు ప్రాజెక్ట్‌కు కాంగ్రెస్ ఎన్ని అడ్డంకులు సృష్టించినా.. నాడు భారాస ప్రభుత్వం 27,191 ఎకరాల భూసేకరణ చేసింది వాస్తవం. ఇప్పుడు రెండున్నరేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఎకరాల భూమిని సేకరించిందో చెప్పాలి. అబద్ధాలతో ఎక్కువకాలం ప్రజలను మోసం చేయలేరన్నది ముఖ్యమంత్రి గుర్తించాలి" అని హరీశ్‌రావు విమర్శించారు. సోలార్ ఆధారిత విద్యుత్ విధానాలతో సాగునీటి రంగానికి ముప్పు ఏర్పడుతుందని, అందుకే రైతు డిస్కం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుక్రవారం ఆయన లేఖ రాశారు.



# నిర్మల్ పోలీస్...మీ పోలీస్

## వనమహోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 05(ప్రజాతీర్పు )**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మామడ మండలం ఆరెపల్లి గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, అటవీ అధికారులు, ఇతర అధికారులు పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ మాట్లాడుతూ...ప్రకృతిని పరిరక్షించడం, కాలుష్యాన్ని నియంత్రించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యలను ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుంచే ప్రారంభించాలని, పర్యావరణ పరిరక్షణ అనేది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలుగుతాం" అని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ వనమహోత్సవం లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ,జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, జిల్లా అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే,అటవీ అధికారులు, సిబ్బంది,ప్రజా ప్రతినిధులు,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవ్వాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 05(ప్రజాతీర్పు )**

పర్యావరణ పరిరక్షణలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" పర్యావరణ వారోత్సవాలు, అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ వేడుకలు శుక్రవారం మామడ మండలం ఆరేపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అధికారులందరికీ పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది మనందరి బాధ్యత అని తెలిపారు. పర్యావరణ కాలుష్యం కారణంగా నేడు పర్యావరణ సమతుల్యత దెబ్బతిని వాతావరణ పరిస్థితుల్లో ప్రమాదకరమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించి పర్యావరణ సమతుల్యతను కాపాడాలన్నారు. పుట్టినరోజు నాడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని వివరించారు. రైతులు పంట వ్యర్థాలను కాల్చడం వల్ల కూడా పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని తెలిపారు. రైతులు పంట వ్యర్థాలకు నిప్పు పెట్టవద్దని సూచించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణ కాలుష్యం ఏర్పడటమే కాకుండా ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు కారణం అవుతుందని తెలిపారు. ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయ మార్గాలను పాటించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది తమ తమ ఇంటి నుంచే ప్రారంభం అవ్వాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని పేర్కొన్నారు. ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని ప్రతి ఏడాది అడవులు దగ్ధమవుతున్నాయని, దీని ద్వారా పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని అన్నారు. అడవులు కాలిపోకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి ప్రతిజ్ఞ చేశారు. కళాజాత బృందాలు పర్యావరణం పరిరక్షణపై అవగాహన కలిగేలా వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కలెక్టర్, ఇతర అధికారులు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అటవీ అధికారి సుశాంత్ సుఖదేవ్ బోబడే, సీనియర్ సివిల్ జడ్జి రవీందర్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఎఫ్డిఓ నాగిని బాను, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు

### కలెక్టర్, మైనింగ్ అధికారికి గ్రామస్థుల ఫిర్యాదు.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ ) జూన్ 05**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామ చెరువులో అనుమతికి మించి మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ షాత్రాజ్ పల్లి గ్రామస్థులు, రైతులు జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా మైనింగ్ అధికారికి శుక్రవారం ఫిర్యాదు చేసి వెంటనే మట్టి తరలింపును నిలిపివేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ శాత్రాజుపల్లి గ్రామ చెరువు నుంచి 1000 క్యూబిక్ మీటర్ల మట్టిని మాత్రమే తరలించేందుకు జగిత్యాలకు చెందిన కాంట్రాక్టర్లకు అనుమతి మంజూరైందని, అయితే గత ఐదు రోజులుగా మూడు పోక్లెయిన్లు, సుమారు 50 టిప్పర్ల సహాయంతో అనుమతికి మించి పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే దాదాపు 10 వేల క్యూబిక్ మీటర్లకు పైగా మట్టిని చెరువు నుంచి తరలించారని, ఇంకా మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయని గ్రామస్థులు పేర్కొన్నారు. దీంతో చెరువులోని నల్లమట్టి పూర్తిగా తొలగిపోయే ప్రమాదం ఉందని, భవిష్యత్తులో గ్రామ ప్రజలు, రైతులకు అవసరమైన మట్టి అందుబాటులో లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనుమతులను ఉల్లంఘించి మట్టి తరలింపునకు పాల్పడుతున్న కాంట్రాక్టర్లపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే చెరువులో జరుగుతున్న మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేసి గ్రామ ప్రజల, రైతుల ప్రయోజనాలను కాపాడాలని జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారిని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, వేములవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గుడిసె సదానందం, మాజీ ఉపసర్పంచ్ లు రేగుల రాజేశం, నల్ల సతీష్ రెడ్డి, మ్యాకల శ్రీనివాస్, గుడిసె అనిల్, శివ శ్రీనివాస్, మ్యాకల కరుణాకర్ తదితరులు ఉన్నారు.



# కనకాపూర్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 05**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు శుక్రవారం గ్రామంలోని మున్నూరుకాపు సంఘం భవనంలో సంఘ సభ్యుల వార్షికసమావేశంనిర్వహించారు. పాత కార్యవర్గం, కాలపరిమితి తీరినందున రాబోయే సంవత్సర కాలానికి గాను నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యుల ఆమోదం మేరకుఏకగ్రీవంగాఎన్నుకున్నారు. గ్రామ మున్నూరు కాపు సంఘం నూతనఅధ్యక్షులుగా బోడోల్ల గంగన్న,క్యాషియర్ అంగీర్ల కిషన్, క్యమ దేవేందర్,ఈర్ల రాజు, ఈర్ల హరిష్ రైటర్ లను సంఘ సభ్యుల ఏకగ్రీవ ఆమోదంతో ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.

# గొల్లపల్లి లో పర్యావరణ దినోత్సవం సందర్భంగా చెట్లునాటిన సర్పంచ్

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూన్ 05**



నెన్నల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామ సభ ఏర్పాటు చేసి మొక్కలు నాటిన సర్పంచ్ జాడి లక్ష్మి మాట్లాడుతూ పొడి చెత్త తడి చెత్త వేరు చేయాలని కిరణం షాపు యజమానులు చెత్త ప్లాస్టిక్ కవర్లు వేరు చేయాలని లేని పక్షంలో కిరణం యజమానులకు జరిమానాలు వేస్తం అని సర్పంచ్ జాడి లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేల్పుల మొగిలి, వార్డు సభ్యులు లింగంపల్లి నిర్మల, బొర్లకుంట రాజేష్, ధర్మరాజుల భీమయ్య, బుధర్ది మదునక్క, పంచాయితీ కార్యదర్శి సాయి తేజ, అంగన్వాడి టీచర్ సుజాత్, ఎస్ హెచ్ జి సి ఎ అనిల్, మాజీ సహకార సంఘం చైర్మన్ ఇందురి రమేష్, మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ జాడి నారాయణ, లింగంపల్లి రాజేష్, భూమయ్య, రాజన్న, జీపీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# గంజాయి నిర్మూలనే లక్ష్యంగా బయ్యారం పోలీసుల ...ప్రత్యేక తనిఖీలు...

**(పగడాల రామారావు ప్రజా తీర్పు బయ్యారం మండల ప్రతినిధి) జూన్ 5**

బయ్యారం. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఆదేశాల మేరకు బయ్యారం పోలీస్ స్టేషన్ ఎస్సై ప్రశాంత్ ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్,డాగ్ హ్యాండ్లర్ శివరాజ్‌తో కలిసి స్థానిక మండల పరిధిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాన్ షాపులు, బస్ స్టాప్‌లు, విద్యాసంస్థల పరిసర ప్రాంతాలు, ఖాళీ స్థలాలు, యువకులు గుమికూడే ప్రాంతాలు మరియు గంజాయి సేవించే అవకాశం ఉన్న ప్రదేశాలలో ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. గంజాయి వినియోగం, నిల్వ, విక్రయాలు మరియు అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ ప్రశాంత్ హెచ్చరించారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన ఏదైనా సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే 8712656999 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా యువతకు పోలీసులు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు మరియు కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బతింటాయని సూచించారు. క్షణిక ఆనందం కోసం మత్తు పదార్థాల బారిన పడకుండా జీవిత లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టాలని యువతకు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, స్నేహితుల వర్గం, రోజువారీ అలవాట్లపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల్లో ఏవైనా అనుమానాస్పద మార్పులు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే పాన్ షాపులు, కిరాణా దుకాణాలు మరియు ఇతర వ్యాపార సంస్థల యజమానులు పాఠశాల, కళాశాల విద్యార్థులకు మత్తు కలిగించే పదార్థాలు, పొగాకు ఉత్పత్తులు, నికోటిన్ సంబంధిత వస్తువులు లేదా ఇతర హానికర పదార్థాలను విక్రయించవద్దని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహబూబాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీసు శాఖ పటిష్ట చర్యలు కొనసాగిస్తోందని, ఈ కార్యక్రమంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.

# సత్యమేవ జయతే... కానీ, అబద్ధం ఎప్పుడు న్యాయసమ్మతం?



**డా .సూర్యదేవర రామకృష్ణ , 9490754169**

సత్యమేవ జయతే మన దేశ ముద్రపై వెలిగే అక్షర సత్యమిది. సత్యమే గెలుస్తుంది, సత్యమే నిలుస్తుంది అని చాటిచెప్పే సంస్కృతి మనది. మన పురాణాలు, ఇతిహాసాలు, నీతి శాస్త్రాలు అన్నీ సత్యానికి అగ్రతాంబూలమే ఇచ్చాయి. కానీ, ఆచరణాత్మక జీవితం ఎప్పుడూ నలుపు, తెలుపు రంగుల్లోనే సాగిపోదు. అక్కడ ఎన్నో బూడిద రంగు (+తీవఎ ఖతీమ్మం) ఛాయలు ఉంటాయి. కొన్ని క్లిష్ట పరిస్థితులు, మానవీయ సంబంధాలు, నైతిక సందిగ్ధతలు మనల్ని ఒక చిక్కుముడి ప్రశ్న వైపు నెట్టేస్తాయి. అబద్ధం చెప్పడం ఎప్పుడైనా న్యాయసమ్మతమేనా? ఈ ప్రశ్నకు అవును అనో, కాదు అనో ఒకే మాటలో సమాధానం చెప్పడం సాధ్యం కాదు. సమకాలీన తెలుగు సమాజంలో ఈ నైతిక సందిగ్ధతను లోతుగా, నిజాయితీగా విశ్లేషించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాశ్చాత్య తత్వవేత్త ఇమ్మాన్యుయేల్ కాంట్ వాదన ప్రకారం పరిస్థితి ఏదైనా, అబద్ధం చెప్పడం ముమ్మాటికీ పాపమే. అయితే, జాన్ స్టువర్ట్ మిల్ లాంటి ఉపయోగవాదులు (ఖఅశ్రీఖ్తీఖీఅం) మాత్రం పరిణామాలను బట్టి నైతికతను నిర్ణయించాలని నమ్మారు. మన భారతీయ తత్వశాస్త్రం కూడా ఈ ద్వంద్వాన్ని ఎంతో గంభీరంగా చర్చించింది. మహాభారతంలో ధర్మవ్యాధుని కథ విన్నా, కురుక్షేత్రంలో ధర్మరాజు నోట వచ్చిన 'అశ్వత్థామ హతః... కుంజరః' అనే అర్ధసత్యం వెనుక ఉన్న వ్యూహాన్ని చూసినా సత్యానికి, సందర్భానికి మధ్య జరిగే ఘర్షణ మనకు అర్థమవుతుంది. రామాయణంలో హనుమంతుడు లంకలో సీతాదేవిని కలుసుకున్నప్పుడు, రాక్షసుల ప్రశ్నలకు తన గురించి పూర్తి సమాచారం ఇవ్వకుండా దాటవేస్తాడు. మరి దీన్ని అధర్మం అంటామా? లేదు, అది ధర్మరక్షణ కోసం వ్యూహాత్మకంగా తీసుకున్న నిర్ణయం. సమాజం మనకు నేర్పే పాఠం ఒక్కటే నైతికత అనేది కేవలం పుస్తకాల్లోని సూత్రాల సమాహారం కాదు, అది సందర్భాన్ని బట్టి మారే ఒక జీవంతమైన సామాజిక వివేచనా శాస్త్రం. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో నెదర్లాండ్స్‌కు చెందిన కొర్రీ టెన్ బూమ్ అనే సాహస వనిత, నాజీ సైనికుల బారి నుంచి ఎంతో మంది యూదులను తన ఇంట్లో దాచిపెట్టింది. హిట్లర్ సైనికులు వచ్చి ఇక్కడ యూదులు ఉన్నారా? అని అడిగినప్పుడు, ఆమె గుండె నిబ్బరంతో లేరు అని అబద్ధం చెప్పింది. ఆ ఒక్క చిన్న అబద్ధం వందలాది అమాయకుల ప్రాణాలను నిలిపింది. మరి ఈ అబద్ధం పాపమా? మన తెలుగు నాట ఒక చక్కని సామెత ఉంది. ఒకరి ప్రాణం కాపాడే అబద్ధం, ఒక హంతకుడి చేతికి ఆయుధాన్ని అందించే సత్యం కంటే వేయి రెట్లు శ్రేష్ఠమైనది. మన నిత్యజీవితంలోనూ ఇలాంటి ఉదాహరణలు ఎన్నో కనిపిస్తాయి. తన బిడ్డను ప్రమాదం నుంచి రక్షించుకోవడానికి తల్లి ఆడే అబద్ధం, సంక్షోభ సమయంలో కుటుంబాన్ని నిలబెట్టడానికి తండ్రి దాచే నిజం ఇవేవీ అమానవీయమైనవి కావు. ఇవి ప్రేమ, బాధ్యత నుండి పుట్టిన ఆత్మీయ అసత్యాలు. నైతిక తత్వశాస్త్రంలో దీన్నే తక్కువ హాని చేసే సూత్రం (గాతీఅఎఎఅజూశ్రీవ శీట శ్రీవంంవతీ వజఅశ్రీ) అంటారు. మన తెలుగు కుటుంబ వ్యవస్థలో భావోద్వేగాలకు, ఆత్మీయతలకు ప్రాధాన్యత ఎక్కువ. ఇంట్లో వృద్ధ తల్లిదండ్రులు తీవ్ర అనారోగ్యంతో ఉన్నప్పుడు, వారికి అత్యంత ఆప్తులైన వారి మరణ వార్తను వెంటనే చెప్పకుండా దాటవేస్తుంటారు. అలాగే, ఒక రోగి ప్రాణాంతకమైన క్యాన్సర్ చివరి దశలో ఉన్నప్పుడు మీకు ఇంకా ఆరు నెలల ఆయుష్షు మాత్రమే ఉంది అని మొహం మీదే నిష్ఠురంగా చెప్పడం ఎంతవరకు సమంజసం?

వైద్య నైతిక శాస్త్రంలో (వీవఎఱఅఝశ్రీ జ్ష్త్రఱఎం) ఇది నిరంతరం జరిగే చర్చ. దీనినే సహానుభూతి పూర్వక సత్యం (జశీఎజూఱంంఱశీఅవ ్తీబ్ష్త్ర) వర్సెస్ క్రూరమైన నిజాయితీ (దీతీబ్ఖ్రీ ఎశీఅవర్ఎ) అంటారు. అంతర్జాతీయ వైద్య సంస్థల పరిశోధనల ప్రకారం రోగి మానసిక స్థితి, వారి గుండె నిబ్బరం, భావోద్వేగ సంసిద్ధతను బట్టి నిజాన్ని విడతలవారీగా, సున్నితంగా అందించడం అవసరం. ఇది మోసం చేయడం కాదు, కరుణతో కూడిన సత్యాన్ని అందించడం. ఈ భావోద్వేగ సమతుల్యతను నేటి ఆధునిక వైద్య ప్రపంచం కూడా అంగీకరిస్తోంది. సమాజ సంరక్షణ కోసం కొన్ని అబద్ధాలు వ్యవస్థలో భాగమైపోయాయి. ఒక పోలీస్ అధికారి అండర్‌కవర్ ఆపరేషన్‌లో భాగంగా నేరగాళ్ల ముఠాలోకి వెళ్లినప్పుడు తన అసలు గుర్తింపును దాచిపెడతాడు. దేశ రక్షణ కోసం ఇంటెలిజెన్స్ సంస్థలు రహస్యాలను గుప్తంగా ఉంచుతాయి. ప్రజా క్షేమం కోసం, శాంతిభద్రతల కోసం చేసే ఇలాంటి వ్యూహాత్మక అసత్యాలను సమాజం నైతికంగా ఆమోదిస్తుంది. ఎందుకంటే అక్కడ వ్యక్తిగత స్వార్థం లేదు, సామాజిక హితం ఉంది. కానీ, ఇక్కడే ఒక పెద్ద ప్రమాదం పొంచి ఉంది. ఈ సూత్రాన్ని కొందరు రాజకీయ నాయకులు తమ అవినీతిని, వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి వాడుకుంటున్నారు. ప్రజా ప్రయోజనాల కోసమే అనే ముసుగులో ఆడే రాజకీయ అబద్ధాలు సమాజానికి అత్యంత హానికరం. ప్రజాస్వామ్యంలో పాలకులకు పౌరుల పట్ల జవాబుదారీతనం ఉండాలి. నిజాన్ని దాచడం అనేది పాలకుల అలవాటుగా మారితే, అది ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులనే తొలిచేస్తుంది.

మన నిత్య జీవితంలో వైట్ లైస్ (ఔష్త్రఱ్వ శ్రీఱవం) అని పిలిచే అమాయకపు అబద్ధాలు సర్వసాధారణం. ఎవరైనా వండిన వంట కాస్త బాగోకపోయినా చాలా అద్భుతంగా ఉందండీ అనడం, స్నేహితుల పిల్లలు అంత బాగా పాడకపోయినా భలే పాడారు అని ప్రోత్సహించడం ఇవన్నీ ఇతరులను బాధ పెట్టకూడదనే సున్నిత మనస్తత్వం నుంచి వచ్చే సామాజిక మర్యాదలు. ఇవి సంబంధాల మధ్య మధురమైన వంతెనలు నిర్మిస్తాయి. కానీ, ఈ తెల్ల అబద్ధాలు కూడా హద్దులు దాటితే ప్రమాదకరమే. ఒక విద్యార్థి రాసిన రీసెర్చ్ పేపర్ బాలేనప్పుడు, ఎక్కడ బాధపడతాడో అని గురువు చాలా బాగుంది అని మెచ్చుకుంటే, ఆ విద్యార్థి భవిష్యత్తు నాశనమవుతుంది. సత్యాన్ని కఠినంగా కాకుండా కరుణతో, మృదువుగా, నిర్మాణాత్మకంగా చెప్పగలగడమే అసలైన సామాజిక నైపుణ్యం. మరి ఏ అబద్ధం న్యాయసమ్మతం? ఏది అపరాధం? దీనిని నిర్ణయించడానికి మనస్సాక్షిని కొన్ని ప్రశ్నలు అడగాలి. ఈ అబద్ధం వెనుక ఉన్న అసలు ఉద్దేశం (×త్వత్ఆశీఅ) ఏమిటి? స్వలాభమా లేక పరుల హితమా? ఈ మాట వల్ల హాని తగ్గుతుందా, పెరుగుతుందా? సత్యం చెప్పడానికి మరేదైనా ప్రత్యామ్నాయ మార్గం ఉందా? ఈ అబద్ధం వల్ల వచ్చే పరిణామాలకు నేను బాధ్యత వహించగలనా? ఈ ప్రశ్నలకు మనస్సాక్షి అవును అని సమాధానం చెప్తే, ఆ అబద్ధం నైతికంగా సమర్థనీయం అవుతుంది. కానీ ఆత్మవంచన కోసం, స్వార్థం కోసం, ఇతరులను మోసం చేయడానికి చెప్పే అబద్ధాలు ఎప్పటికీ క్షమార్హం కావు. వ్యాపారంలో నకిలీ ప్రకటనలు, పరీక్షల్లో కాపీ కొట్టడం, కోర్టులో అబద్ధపు సాక్ష్యాలు చెప్పడం ఇవన్నీ ఖచ్చితంగా సామాజిక, చట్టపరమైన నేరాలు. వీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించలేం. "ధర్మో రక్షతి రక్షితః" ధర్మాన్ని మనం రక్షిస్తే, ఆ ధర్మం మనల్ని రక్షిస్తుంది. ఇక్కడ ధర్మం అంటే కేవలం కొన్ని కఠినమైన, నిర్జీవమైన నియమాలను గుడ్డిగా పాటించడం కాదు. జీవన్మరణ సమస్యలు ఎదురైనప్పుడు, మానవ సంబంధాలు సంక్షోభంలో పడినప్పుడు వివేచనతో, హృదయపూర్వకంగా నిర్ణయం తీసుకోవడమే అసలైన ధర్మం. జీవితంలో అబద్ధం చెప్పడం అనేది ఎప్పుడూ మొదటి ఎంపిక కాకూడదు. కానీ, కొన్ని అరుదైన సందర్భాలలో నిజాన్ని నిష్ఠురంగా చెప్పడం కంటే, కరుణతో నిజాన్ని దాచడమే నైతికంగా బలమైన నిర్ణయం అవుతుంది. ఈ సూక్ష్మమైన వివేచనా శక్తి కేవలం పుస్తకాలు చదివితే రాదు; అది నిరంతర ఆత్మపరిశీలన, జీవితానుభవాల ద్వారా మాత్రమే లభిస్తుంది. తెలుగు మహాకవి వేమన అన్నట్లు నిజమైన మనసున్న నేర్పరి నిజమే మాట్లాడు. వివేకవంతుడైన వ్యక్తి ఎప్పుడూ సత్యాన్నే ప్రేమిస్తాడు. కానీ, ఆ సత్యం వెనుక ఉన్న మానవీయ సందర్భాన్ని కూడా అంతే గౌరవిస్తాడు. నైతికత అనే పర్వతాన్ని అధిరోహించే క్రమంలో సత్యం అనేది ఆ పర్వత శిఖరమైతే, ఆ శిఖరాన్ని చేరుకునే మార్గం ఎప్పుడూ సరళరేఖలా నేరుగా ఉండకపోవచ్చు, కొన్ని వంపులు తిరగక తప్పదు!

# సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 4**

ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, ప్రత్యేక ఉపపాలన అధికారి డి.చంద్రకళ లతో కలిసి ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 25 నుండి జూలై 24వ తేదీ వరకు ఇంటింటి గణన చేపట్టాలని, ఎన్యూమరేషన్ ఫారం నమోదు తర్వాత బూత్ స్థాయి అధికారులు వివరాలను పరిశీలించాలని, సరైన అర్హత గల ఓటర్ల ముసాయిదా జాబితా తయారుచేసి, నివేదికల పరిశీలించి హేతుబద్ధీకరించిన ముసాయిదా జాబితాను 31 తేదీన ప్రచురించాలని తెలిపారు. జూలై 31వ తేదీ నుండి ఆగస్టు 30వ తేదీ వరకు ముసాయిదా జాబితాపై వచ్చిన ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించాలని, జూలై 31 వ తేదీ నుండి సెప్టెంబర్ 28వ తేదీ వరకు ఎన్యుమరేషన్ ఫారాలపై నిర్ణయం, ఫిర్యాదులు, అభ్యంతరాలు పరిష్కరించే దిశగా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని, ఒక పోలింగ్ కేంద్రం పరిధిలోని కుటుంబానికి సంబంధించిన ఓటర్లు అందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధి లోనికి వచ్చే విధంగా జాబితా రూపొందించాలని తెలిపారు. మ్యాపింగ్, ఓటర్ల తొలగింపు ప్రక్రియలలో రాజకీయ పార్టీల నుండి నియమించబడిన బూత్ స్థాయి ఏజెంట్ల సహకారం తీసుకోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, అర్హత గల ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా 2 ఆపైన ఓటరు గుర్తింపు కార్డులు కలిగి ఉన్నట్లయితే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, ఒకరికి ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే ఉండాలని, విషయమై ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి ఎక్కువ కార్డులు కలిగి ఉన్నట్లయితే ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మరణించిన వారి వివరాలు ఎట్టి పరిస్థితులలో జాబితాలో రాకూడదని, ఒకవేళ తుది జాబితాలో మరణించిన వారి వివరాలు వచ్చినట్లయితే సంబంధిత బూత్ స్థాయి అధికారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వివరాల సేకరణ, ఫారాల పూరింపు, జాబితా పరిశీలన, ఇతర అంశాలపై బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీలచే నియమింపబడిన బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, పూరింపు, 2002 ఓటర్ల జాబితాలో వివరాల పరిశీలన, చిరునామా మారినట్లయితే వివరాల నవీకరణ, ఎన్యుమరేషన్ ఫారం లో సవరణ ప్రక్రియలు సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాల వయసు వచ్చే ఓటర్లు ఇంటింటి గణన కార్యక్రమంలో ఫారం 6, డిక్లరేషన్ ఫారం పొంది దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారం పూరించడంలో, ఓటర్ల వివరాలు వెతకడంలో ఓటర్లు టోల్ ఫ్రీ ఓటర్ హెల్ప్ లైన్ నెంబర్ 1950, ఆన్లైన్ లో https://voters.eci.gov.in వెబ్ సైట్ లో, ECINET యాప్ లో సంప్రదించవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ సజావుగా సాగేలా, స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు బూత్ స్థాయి అధికారులకు సహకరించాలని తెలిపారు. అనంతరం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును త్రైమాసిక తనిఖీలలో భాగంగా ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం గోదాము వద్ద నిరంతర భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఈవీఎం రక్షణ దిశగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**(వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 5**

మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత,అవగాహన కార్యక్రమంలో కోసం బ్యానర్లు కరపత్రాలను విడుదల చేయడం జరిగినది అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉప కేంద్రాలలో వర్షాలు పడిన వెంటనే పర్యావరణం పైన దృష్టి పెట్టి ముక్కలు నాటాలని ప్రతిచోట పచ్చదనం పరిశుభ్రతను పాటించాలని మొక్కల ద్వారా మనము ప్రకృతిని కాపాడుకుంటూ వచ్చే తరాలకు మంచి పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి చర్యలు చేపట్టాలి మనము మన జీవనం శైలిలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలి అదే విధంగా అవసరము లేని ప్రయాణాలను చేయడం వల్ల వాతావరణ కాలుష్యం నుంచి దూరం చేయవచ్చును దగ్గర దగ్గర ఉండే పనులను నడక ద్వారా పూర్తి చేయాలి. దీని ద్వారా కాలుష్యం తగ్గుతుంది అనవసరం లేని హారపదార్థాలు ప్యాకెట్ ఫుడ్ జింక్ ఫుడ్ మైదా కూల్ డ్రింకులను తగ్గించుకోవాలి వీటి వలన కూడా ఆరోగ్యము మరియు పర్యావరణము పాడయ్యే అవకాశం ఉంది ఈ భూమి మనకు ఆస్తి కాదు మన పిల్లల నమ్మకము ఒక మొక్క నాటు రేపటి తరానికి ఊపిరిని ఇచ్చినట్లయితే కావున మనము మన ఆరోగ్యంలో ముఖ్యమైన పాత్రలు పర్యావరణము కావున వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత నడక యోగ మరియు అవసరం లేని వస్తువులను దూరం చేయడము చెట్లు నాటడం మొక్కలు పెంచడం ప్రకృతిలో మనము కాపాడాలని కోరినారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, అసంక్రమణ వ్యాధుల కోఆర్డినేటర్ కాకిరాల వెంకటేశ్వర్లు,లక్ష్మణస్వామి. శ్రీనివాస్.ఆర్ఎస్ పద్మ. వసుమతి.రవి కిరణ్. సురేందర్.మరియు సిబ్బంది పాల్గొన్నారు



## అమ్మ పేరు మీద ఒక మొక్క కార్యక్రమంలో బీజేపీ నాయకుల భాగస్వామ్యం

**కోరుట్ల జూన్ 5 (ప్రజాతీర్పు )**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనకు 12 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కోరుట్ల పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో “అమ్మ పేరు మీద ఒక మొక్క” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కల్లూరు రోడ్డులోని త్రిశక్తి ఆలయం వద్ద మొక్కలు నాటారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గద్దె భూమన్న, రాష్ట్ర నాయకుడు రుద్ర శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా మొక్కలు నాటడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని సూచించారు. “వృక్షో రక్షతి రక్షితః” అనే సందేశంతో ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.భారతీయ సంస్కృతిలో ప్రకృతిని దైవస్వరూపంగా భావించే గొప్ప సంప్రదాయం ఉందని, జన్మనిచ్చిన తల్లిని, జీవనాధారమైన భూమాతను స్మరిస్తూ మొక్కలు నాటడం ఎంతో గొప్ప కార్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్, ఎర్ర రాజేందర్, సుదవేని మహేష్, గిన్నెల శ్రీకాంత్, మేకల గణేష్, చేటపెల్లి ఓంప్రకాష్, మైదం సత్యనారాయణ, ఉప్పులూటి రాఘవులు, రాధారపు సత్యనారాయణ, ధమ్మా సంతోష్, రాగంశెట్టి సాయి, నారవేని విజయ్, బాల్క ప్రేమ్ సాగర్, ఇర్నాల స్వామి, కైరంకొండ రాజగంగాధర్, అందుర్తి రమేష్, కుంట నారాయణతో పాటు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆసరా పేరిట టోకరా...!

- పెన్షన్లు ఇప్పిస్తామని గ్రామాల్లో దందా
- పేదల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న వైనం
- ఆసరా పేరిట ఆగని దందా
- మండలాల్లోని కొన్ని గ్రామాల్లో ఖద్దరు చోక్కల హవా

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు బైంసా) జూన్ 05**

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ఆసరా పెన్షన్లు అందించేందుకు చర్యలు చేపడుతుండగా. మరోవైపు గ్రామాల్లో కొంతమంది. రాజకీయ నాయకులు, దళారులు, ప్రజలను మోసం చేస్తూ, డబ్బులు దండుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం అవడంతో గ్రామాల్లో ప్రజలు జిరాక్స్ సెంటర్ల వద్ద క్యూ కడుతున్నారు. అవసరమైన ధ్రువపత్రాలు,ఆధార్ కార్డులు, రేషన్ కార్డుల కోసం వైద్య ధ్రువపత్రాల జిరాక్స్ ల కోసం. ప్రజలు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. ముధోల్ నియోజకవర్గం లోని లోకేశ్వరం, కుంటాల, తానూర్, బాసర, ముధోల్, కుబీర్, బైంసా, తదితర మండలాలలోని గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది. గ్రామ సర్పంచ్ల భర్తలు తామే పెన్షన్లు మంజూరు చేపిస్తామంటూ డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ ద్వారా దరఖాస్తులు చేస్తే ఖచ్చితంగా పింఛన్లు వస్తాయని అమాయకులను నమ్మిస్తూ. వేల రూపాయలను దండుకుంటున్నట్లు. పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### నాయకుల చుట్టూ ప్రదక్షిణలు..




గ్రామాల్లో అధికార పార్టీ నాయకులు తాము ఎమ్మెల్యేకు సన్నిహితంగా ఉంటామని మాతోటే పింఛన్లు మంజూరు అవుతాయని గ్రామాల్లో చెప్పుకుంటూ. వారి నుంచి అందిన కాడికి దండుకుంటున్నరనీ వాపోతున్నారు. పెన్షన్ల కోసం నాయకుల చుట్టూ ఆశావహులు ప్రదక్షిణలు చేస్తూ, పెన్షన్లు ఇప్పించాలని వేడుకుంటున్నారు. కొంతమంది దివ్యాంగులు, బీడీ కార్మికులు, వితంతువులు, వృద్ధాప్య పెన్షన్ల కోసం ఆధార్ కార్డులో వయసు మార్పు నిమిత్తం. ఆధార్ నమోదు కేంద్రాలు, మీసేవ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. ఈ క్రమంలో కొంతమంది నాయకులు, మీసేవ నిర్వాహకులు, కలిసి డబ్బులు దండుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



కపిల్ వాగ్మారే సిఆర్ కే సీనియర్ పాత్రికేయులు
సామాజిక విశ్లేషకులు
9640414188

### సమగ్ర విచారణ అవసరం..

సంబంధిత అధికారులు గత ప్రభుత్వహాయంలో నిబంధనలు తుంగలో తొక్కి జారీ అయిన ఆసరా, దివ్యాంగుల, పెన్షన్లపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి నిజమైన అర్హులకు మాత్రమే పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం పెన్షన్ల ఎంపికలో క్షేత్రస్థాయిలో స్థాయిలో విచారణ నిర్వహించి. అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా, ప్రభుత్వ ధన దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని, మండలాల్లోని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### పారదర్శకంగా జరపాలి..

అసలు అర్హులైన పేదలకు పెన్షన్లు అందాలంటే ప్రభుత్వం పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. దళారుల మోసాలకు గురి కాకుండా గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 5.**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణ కేంద్రంలోని గన్ పార్క్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన మరియు హరిత వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కలెక్టర్ సూచించారు.పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్న కలెక్టర్, మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు జీవ వైవిధ్యాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. జిల్లాలో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఇండియన్ ఆర్మీకి సెలెక్ట్ ఐనా యువకుడిని సన్మానించినా లక్ష్మీపూర్ ముదిరాజ్ లయన్స్ యూత్ సభ్యులు

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 05**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందినా. తూడి బాపయ్య-సత్తవ్వ గారి కుమారుడు తూడి సాయి గణేష్ ఇటీవల ఇండియన్ ఆర్మీకి సెలెక్ట్ కావడం తో వారికి ముదిరాజ్ లయన్స్ యూత్ సభ్యులు సన్మానించారు .ఈసందర్బంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ మా తోటి సభ్యుడు ఆర్మీకి సెలెక్ట్ కావడం చాలా గర్వాంగా ఉంది అన్నారు. అట్లాగే గ్రామ యువకులు సాయి గణేష్ ను ఆదర్శంగా తీసుకొని. మన దేశానికి సేవలు అందించడానికి. ముందుకు రావాలి అని కోరారు. ఇట్టి కార్యక్రమంలో యూత్ సభ్యులు.,మ్యాట్నీ తిరుపతి, దాసరి మల్లేష్, తుడి శ్రీకాంత్ మ్యాట్నీ కళ్యాణ్, శ్రీనివాస్, రోహిత్, విక్కీ నాగరాజు పిట్టల రాజు, పిట్టల రాజేష్. రాకేష్ చందు. గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

## ఇంటికొక మొక్కను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం...

### భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు. నక్క శివకృష్ణ

**(పగడాల రామారావు. ప్రజాతీర్పు గార్ల మండల ప్రతినిధి )జూన్ 5**



గార్ల. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు మండల పరిధి పోచారం గ్రామంలో అమ్మ అనే పేరు మీద బూటు స్థాయి ల మొక్కలు వేసే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికి ఒక మొక్కను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం, పర్యావరణ పరిరక్షణ బాధ్యత అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గోని దేవేందర్ మచ్చ విజయ్ జ్యోతి పాల లావణ్య అల్లా సతీష్ రేఖ వెంకటేశ్వర్లు షేక్ జరిగిన తదితరులు పాల్గొని మొక్కలు నాటారు.

## బైంసా పట్టణంలో అగ్నివీర్ నియామకాల్లో ఎంపికైన యువకులకు ఘన సన్మానం



**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు బైంసా) జూన్ 05**

ఈ కార్యక్రమంలో ముధోల్ మాజీ శాసనసభ్యుడు గడ్డిగారి విఠల్ రెడ్డి పాల్గొని యువకులను,అభినందించారు.ఆయనమాట్లాడుతూ,యువత దేశ సేవలో కీలక పాత్ర పోషించాలని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. అకాష్, కార్తీక్, వంశీ, మణికంఠ మరియు రోహన్ అనే యువకులు అగ్నివీర్ ఉద్యోగాలను సాధించారు. వారి తల్లిదండ్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఐక్యతసేవాసమితిఅధ్యక్షుడు యోగేష్,యువకులకు శిక్షణ అందించినందుకు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ తోటరాము, సూర్యనారాయణ మరియు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.




# బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 05(ప్రజాతీర్పు )**

బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో, శుక్రవారం 2025-26 ఆర్థిక సంవత్సరం నాల్గవ త్రైమాసికానికి సంబంధించిన డిసిసి, డిఎల్ఆర్ సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్యాంకుల సహకారం వల్ల ప్రజల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని, దీనికోసం కావలసిన సహకారం బ్యాంకులు అందించాలన్నారు. పేద ప్రజల ఉన్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకులతో ముడిపడి ఉన్న ఎన్నో రకాల పథకాలు అమలు పరుస్తున్నాయని, ఇవి క్షేత్రస్థాయిలో అర్హులైన పేదలందరికీ అందివ్వాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. అలాగే సైబర్ నేరాలపై అప్రమత్తత, పొదుపు, బ్యాంకింగ్ పై అవగాహన కలిగేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, రైతులకు, వీధి వ్యాపారస్తులకు, విద్యార్థులకు అందించు రుణాల మంజూరులో ఆలస్యం చేయకూడదన్నారు. వివిధ రకాల రుణాలకు అర్హులైన దరఖాస్తుదారులకు సంబంధిత రుణాలను అందజేయాలన్నారు. అనంతరం 2026 - 27 వార్షిక రుణ ప్రణాళిక నివేదికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, ఎస్బిఐ, టిజీబి రీజినల్ మేనేజర్లు రంజన్ కుమార్, నవీన్ కుమార్, ఆర్బిఐ లింక్డ్ బ్యాంకింగ్ ఆఫీసర్ రాములు, ఇతర అధికారులు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లాలో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం

## రైతులు ఆందోళన చెందవద్దు మంత్రి పొన్నం ప్రభాకర్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూన్ 5**



కరీంనగర్ జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పురోగతి, తడిసిన ధాన్యం కొనుగోలు అంశాలపై కలెక్టర్ చిత్రా మిశ్రా, సివిల్ సప్లయ్స్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో మంత్రి ఫోన్‌లో సమీక్ష నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 317 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటివరకు 261 కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తయ్యాయని, మిగిలిన కేంద్రాల్లో ఉన్న సుమారు 9,500 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లాలోని 16 మండలాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో 8 మండలాల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన మండలాల్లో కూడా వేగవంతంగా కొనుగోళ్లు పూర్తి చేయాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావడంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి పేర్కొన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, తడిసిన ధాన్యం విషయంలో కూడా రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. "ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



# కురవి వీరభద్రస్వామి ఆలయ చైర్మెన్ గా కె.రవీందర్ రెడ్డి, పాలక వర్గం ప్రమాణస్వీకారం


**కురవి జూన్ 05 (ప్రజా తీర్పు)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ లో పుణ్యక్షేత్రాలలో ఒకటైన కురవి భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయ చైర్మన్ గా కె.రవీందర్ రెడ్డి మరియు పాలక వర్గం సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ హెల్త్ వింగ్ డాక్టర్.వీరన్న నాయక్ ఆలయ చైర్మెన్ రవీందర్ రెడ్డి ని,పాలక వర్గం సభ్యులకు సన్మానం చేయడం జరిగింది. పాలక మండలి సభ్యులు దొంగల జనార్ధన్ రెడ్డిని,గడీల బిక్షపతిని, సక్రాం నాయక్, శ్రీనివాస్ కూడా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆలయ ఇ ఓ శ్రావణపు సత్యనారాయణ,కురవి మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం,మహబూబాబాద్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండి శ్రీను,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాధవత్ రాము నాయక్,సురేందర్ రెడ్డి, గొల్లపల్లి రజనీకాంత్, కురవి మాజీ సర్పంచ్ తుకారం నాయక్,డా. కరుణాకర్, నాగన్న, శ్యామల వేణు,శ్రీధర్, కురవి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు,దళిత రత్న దైద భద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# రాజారాంపల్లి లో ఘోర రోడ్డు ప్రమాదం

## లారీ ఢీకొని మహిళ మృతి

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి), జూన్ 05:**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి లోని జగిత్యాల క్రాస్ రోడ్డు వద్ద లారీ ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్ కథనం మేరకు మండలంలోని చర్లపల్లి గ్రామానికి చెందిన పత్తిపాక మునిలత గురువారం తన అవసరాల నిమిత్తం రాజరాంపల్లికి వచ్చి, వివేకానంద చౌరస్తాలో రహదారిపై రోడ్డు దాటుతుండగా జగిత్యాల నుండి బసంత్ నగర్ వైపు వెళ్తున్న లారీ( ఏపీ 21టివై 6772) క్రాసింగ్ వద్ద డ్రైవర్ మాదాసు కొమురయ్య నిర్లక్ష్యంతో అజాగ్రత్తతో, అతివేగంగా నడుపగా రోడ్డు దాటుతున్న మహిళను ఢీకొట్టింది. దీంతో తలకు, ఇతర భాగాల్లో తీవ్ర గాయాల పాలై రోడ్డుపై కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న మహిళను గమనించిన స్థానికులు వెంటనే అంబులెన్స్ ద్వారా జగిత్యాల ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతురాలి తల్లి పత్తిపాక లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ వెల్లడించారు.

# శిశు మందిర్ ఆధ్వర్యంలో సీడ్ బాల్స్ పంపిణీ



**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూన్ 5**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు ఘనంగా శుక్రవారం నిర్వహించారు. . ఈ సందర్భంగా విద్యార్థులు పండ్ల మొక్కలను నాటి, స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టి, పర్యావరణ అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆచార్యులు విద్యార్థులకు సూచించారు.

" ఒక్క విద్యార్థి -- ఒక్క మొక్క" అనే నినాదంతో స్థానిక అంబేద్కర్ స్టేడియంలో సీడ్ బాల్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో ఈ సీడ్ బాల్స్‌ను ఖాళీ ప్రదేశాల్లో వేయడం ద్వారా పచ్చదనం పెంపొందించవచ్చని, ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవ ప్రధాన అంశం "క్లైమేట్ యాక్షన్ -- నౌ ఫర్ క్లైమేట్ " అని పేర్కొంటూ, భూమిని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, పర్యావరణ పరిరక్షణను వ్యక్తిగత బాధ్యతగా భావించి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పాఠశాల ప్రధానాచార్యులు మోర రణధీర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, గట్టు శ్రీనివాస్, డీవైఎస్‌వో ఉట్కూరు శ్రీనివాస్ గౌడ్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వెల్దండి దామోదర్, బైరి శ్రీనివాస్, రామచంద్రారెడ్డి, సంపత్, సూర శివశంకర్, నాగరాజు, పాఠశాల కమిటీ సభ్యులు కొత్తూరి ముకుందం, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, పులాల శ్యామ్, తాటి రాజేశ్వర్‌రావు, రాపర్తి శ్రీనివాస్, నడిపెల్లి దీన్‌దయాల్, అప్పిడి వకులదేవి, ఆచార్య బృందం, విద్యార్థులు మరియు పలువురు పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.




# గంజాయి మత్తు నుంచి యువతను కాపాడుదాం

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 5**

గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసలై చికిత్స పొందుతున్న వ్యక్తులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల డీసీపీ భాస్కర్ తో కలిసి శుక్రవారం సందర్శించారు. గంజాయి నిర్మూలనతో పాటు గంజాయికి బానిసైన వారిలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని డి-అడిక్షన్ కేంద్రాన్ని పరిశీలించి, వైద్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న సీపీ,15 రోజుల చికిత్సా కాలంలో ప్రతి ఒక్కరిలో సానుకూల మార్పు రావాలని ఆకాంక్షించారు. వైద్య సిబ్బందితో మాట్లాడుతూ, గంజాయి బాధితుల్లో సత్ప్రవర్తన, సానుకూల ఆలోచనలు పెంపొందించడంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక నిఘా ఉంచాలని,వారి ప్రవర్తనలో లేదా శారీరక పరిస్థితిలో ఏవైనా అసాధారణ మార్పులు, గమనించినట్లయితే వెంటనే స్థానిక పోలీసుల ను లేదా సంబంధిత అధికారులను, సంప్రదించాలని సూచించారు. చికిత్స అనంతరం మళ్లీ మత్తు పదార్థాలను వినియోగిస్తున్నట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకొని జైలుకు పంపిస్తామని,హెచ్చరించారు. గంజాయి విక్రేతలు, మత్తు పదార్థాల సరఫరాదారులపై పోలీసుల నిరంతర నిఘా కొనసాగుతోందని తెలిపారు. డ్రగ్స్ రహిత కమిషనరేట్ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్,బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, వైద్యులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రైమరీ పోస్టుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**మంథని, జూన్ 05 (ప్రజాతీర్పు)**



మంథని మండలంలోని ఎంపిపిఎస్ గౌతమి నగర్ పాఠశాలలో ఇటీవల మంజూరైన ప్రీ ప్రైమరీ తరగతుల కోసం ఆయాలు మరియు ఇన్‌స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి దాసరి లక్ష్మి తెలిపారు. ఈ పోస్టులకు పది నెలలపాటు గౌరవ వేతనం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన విద్యార్హత, ఆయా పోస్టుకు ఏడవ తరగతి విద్యార్హతగా నిర్ణయించినట్లు తెలిపారు. 18 నుండి 44 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వివిధ సామాజిక వర్గాలకు వయో పరిమితిలో సడలింపు ఉంటుందని చెప్పారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 9న జెడ్పీహెచ్ఎస్ బాలురు మంథని పాఠశాలలో సమర్పించాలని సూచించారు.



# బాలు యాదిలో...కవితల పోటీలు...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 5.**

కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు, ప్రధాన అడ్మిన్ అయిత అనిత పర్యవేక్షణలో సామాజిక మాధ్యమం వేదికగా స్వర్గీయ పద్మశ్రీ ఎస్.పి. బాల సుబ్రహ్మణ్యం 80 వ జయంతి సందర్భంగా నిర్వహించిన బాలు యాదిలో కవితల పోటీలలో కవులు, కవయిత్రులు దాదాపు 50 మంది పాల్గొన్నారు. ఈ కవితల పోటీల్లో ప్రతిభ కనబర్చిన ప్రథమ విజేత డా. శుభశ్రీ రాజన్, యానం, ద్వితీయ విజేత డా. శ్యామ్ సుందర్, జగిత్యాల, తృతీయ విజేత దికొండ చంద్రకళ హైదరాబాద్ లు గెలుపొందారు. వీరికి పోస్ట్ ద్వారా ప్రశంస పత్రం, మెమోంటో లను పంపించడం జరిగింది. పాల్గొన్న ప్రతిఒక్కరికి అభినంద పత్రాలు కూడా పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన అడ్మిన్స్ మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మీ, కటుకం కవిత, పత్తిపాటి రూపలత, అనుశ్రీ, నీరజ చంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు బహుమతుల ప్రధానం

**( ఎలుక భగవాన్ యాదవ్,ప్రజాతీర్పు, ఎండపల్లి)**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలో స్వర్గీయ గౌరెల్లి లక్ష్మణరావు జ్ఞాపకార్థం కుల బాంధవులు,గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ లో 10 జట్లు పాల్గొన్నాయి. చివరి రోజైనా శుక్రవారం ఫైనల్ మ్యాచ్ లో రమేష్ టీం -11, ప్రదీప్ టీం -11 జట్లు పోటీ పడగా, రమేష్ టీం -11 విజయం సాధించారు.ఈ కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్న ఎండపల్లి మండల తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, గిర్దావర్ తోడేటి అన్వేష్ లు విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. మొదటి బహుమతి రూ.5000 రూపాయలు, రన్నర్ గా నిలిచిన ప్రదీప్ టీం -11కు రెండవ బహుమతి రూ.3000 రూపాయలు అందజేశారు.గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ,యువతకు ఆదర్శంగా నిలుస్తూ క్రీడలను ప్రోత్సహిస్తూ అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడం హర్షణీయమని గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి ని తహసిల్దార్,గిర్దావర్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ క్రాంతి కుమార్ , ఆలయ కమిటీ చైర్మన్ మాసిపెద్ది గోపాల్ రావు, నాయకులు కొక్కిరాల గోపాలరావు, కార్తీక్ రావు, ప్రశాంత్ రావు, గ్రామ ప్రజలు క్రీడాభిమానులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

- మొక్కల పెంపకం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందిద్దాం
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ఎల్లారెడ్డిపేట, జూన్ 05 (ప్రజా తీర్పు)**



పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యతగా భావించాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ సమీపంలోని పోతిరెడ్డిపల్లె ఫారెస్ట్ రిజర్వ్ బ్లాక్ లోని అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో "ఏక్ పెడ్ మా కే నామ్" పేరుతో ఎక్కువ సాంద్రత కలిగిన మొక్కలను నాటే కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కలెక్టర్ మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని మహిళలు, విద్యార్థులతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో పర్యావరణ పరిరక్షణ అంశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ప్రతీ ఇంటి ఆవరణలో మొక్కలు నాటడానికి గ్రామంలోని నర్సరీ ద్వారా మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అందరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. అడవుల శాతం ఎక్కువగా ఉంటేనే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయనే విషయాన్ని అందరూ గమనించి మొక్కలను పెంచాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించడానికి కృషి చేయాలని, ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామాల్లో స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేసేలా క్షేత్ర స్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు. హరిదాస్ నగర్ గ్రామంలో స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేసినందుకు గ్రామ సర్పంచ్ ను కలెక్టర్ అభినందించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని, మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా పేపర్ ప్లేటు, గ్లాసుల వినియోగంపై ఏర్పాటు చేసిన స్టాల్ ను సందర్శించారు. అనంతరం అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో పిల్లలు ఆడుకునే స్థలం, యోగా షెడ్, వాకింగ్ ట్రాక్, గజెబో, బెంచీలు, హెర్బల్ గార్డెన్, బుద్ధ విగ్రహం, నీటి మధ్యలో ఉండే బ్రిడ్జ్ ను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. రీల్స్ పోటీలు నిర్వహించి.. విస్తృత ప్రచారం చేయాలి. అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లో పచ్చదనం, సందర్శకుల సౌకర్యార్థం కల్పించిన మౌలిక సదుపాయాలు, అటవీ సంపదపై విస్తృత ప్రచారం కల్పించి, సందర్శకులు వచ్చేలా సామాజిక మాధ్యమాల వేదికగా రీల్స్ పోటీలు నిర్వహించి విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. అందరినీ ఆకర్షించేలా పార్క్‌పై రీల్స్ పోటీలను నిర్వహించాలని, పార్క్‌లోని విశేషాలు అందరికీ తెలిసేలా సృజనాత్మకంగా రీల్స్ రూపొందించి, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందుతుందన్నారు. రీల్స్ పోటీలలో అత్యుత్తమంగా రీల్స్ రూపొందించిన వారికి నగదు ప్రోత్సాహకాలను అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, డీఎస్పీ నాగేంద్రచారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీఏఓ అఫ్జల్ బేగం, హార్టికల్చర్ అధికారి శరత్, డీవైఎస్ఓ రాందాస్, ఏడీ మైన్స్ క్రాంతి, ఎఫ్ఆర్ఓ నాగేశ్వర్ రావు, హరిదాస్ నగర్, పదిర సర్పంచులు నాగరాజు, మణెమ్మ, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ

**తలపెట, జూన్ 5 (ప్రజా తీర్పు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధినేత కల్వకుంట్ల కవితక్క ఆదేశాల మేరకు ఊరూరా గ్రామ గ్రామాన జెండా పండుగ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకులు వర్ధ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగారాష్ట్ర అబ్జర్వర్ కొంగరి ధరణి రాని విశిష్ట అతిథులుగా జెండా పండుగ జిల్లా ఇంచార్జ్ అబ్దుల్ మజీద్ నియోజకవర్గ ఇన్చార్జ్ గుంటుక సంపత, సంకెపల్లి సుమలత సుధాకర్ శర్మ పాల్గొని ఈ జెండా పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకులు వర్ధ సతీష్ కుమార్ మాట్లాడుతూ కల్వకుంట్ల కవితక్క పిలుపుమేరకు ఊరూరా వాడ వాడన జెండా పండుగలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మొట్టమొదటి జెండా ఎగరవేయడం సంతోషంగా ఉందన్నారు.కవితక్క నాకు ఈ జెండా ఎగరవేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞుడిని తెలంగాణ రక్షణ సేన ఏర్పడిన నెల రోజులలోనే జనాల నుండి స్పందన బాగా పెరిగి అతి తక్కువ కాలంలో జనాదరణ పొందిన పార్టీగా తెలంగాణ రక్షణ ఏర్పడింది కల్వకుంట్ల కవితక్క పార్టీ ఆవిర్భావంలో పాంచ జన్యం అనే ఐదు అంశాలతో ముందుకు వచ్చి ఉచిత విద్య, ఉచిత వైద్యం ,ఉచిత కరెంటు, అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరంలోనే 4 లక్షల ఉద్యోగాలు, తెలంగాణ ఉద్యమకారులకు లక్ష సూపర్ న్యూమరరీ ఉద్యోగాలు యువకులకు రెండు లక్షల నుండి 20 కోట్ల వరకు ఉచిత రుణాలు, సామాజిక తెలంగాణ అనే అంశాలతో ప్రజల హృదయాలను గెలుచుకున్న పార్టీగా తెలంగాణ లో అవతరించింది తెలంగాణ రక్షణ సేన పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ ,రైతుల పార్టీ, విద్యార్థుల పార్టీ, నిరుద్యోగుల పార్టీ ,తెలంగాణ ఉద్యమకారుల పార్టీ ,సబ్బండ వర్గాల పార్టీ ,కాబట్టి ఈ పార్టీ మనందరి కోసం తెలంగాణ అభివృద్ధి కోసం మనకు మన బాగు కోసం ఏర్పడిన పార్టీ కాబట్టి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని గ్రామాల ప్రజలు తెలంగాణ రక్షణ సేన పార్టీని కవితక్కను ఆదరించి ఆశీర్వదించి ఈ పార్టీని ముందుకు తీసుకెళ్లాలని, రాబోయే కాలంలో ఈ తెలంగాణకు కాబోయే సీఎం కల్వకుంట్ల కవితక్క అని కవితక్క సీఎం అయితే రాష్ట్ర ప్రజల బాధలు తీరుతాయని ప్రతి ఇంటికి సంక్షేమ



పథకాలు అందుతాయని కోరుకుంటూ ఎల్లారెడ్డిపేటలో మొట్టమొదటి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసినటువంటి రెండు నియోజకవర్గాలు వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గం అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే జెండా పండుగ జిల్లా ఇంచార్జ్ మహమ్మద్ మజీద్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆవిర్భవించి నలభై రోజులు గడుస్తున్న సందర్భంలో పెద్ద ఎత్తున ఆదరణ లభించి చాలామంది చేరికవుతున్నారు.ఈ జెండా పండుగ ఎల్లారెడ్డిపేట తో పాటు 14 మండలాల్లో ఈ జెండా పండుగ కార్యక్రమాలు చేపడతామని అలాగే గ్రామ గ్రామాన కూడా ఈ జెండా పండుగ కార్యక్రమం చేపట్టి ప్రజలకు ఒక ఉత్సాహంతో నింపే ధైర్యాన్ని ఇస్తామని తెలంగాణ రక్షణ సేన బడుగు బలహీన వర్గాలకు కవితక్క అండగా ఉంటుందని తెలంగాణకు కాబోయే తొలి మహిళా సీఎం కవితక్క ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఉచిత విద్య ఉచిత వైద్యం ప్రజలకు బాగా నచ్చిందని ఈ పథకాలు నచ్చే ఈ యొక్క తెలంగాణ రక్షణ సేన పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి.శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండలంలో పదిమంది యువకులు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో జాయిన్ కావడం జరిగిందని వారికి కండువా వేసి ఆహ్వానించానని తెలియజేస్తూ రాష్ట్రంలో అనేక సమస్యలు పై పోరాటం చేస్తున్న కవితక్క వెంటే మేమంతా ఉంటామని, కవితక్కకు అండదండగా ఉంటామని మా జిల్లా నాయకులు కార్యకర్తలు ఎప్పుడు కవితక్క అడుగుజాడల్లో నడుస్తారని కవితక్కను సీఎంగా చూడాలన్నదే మా రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకుల కల అని తెలియజేయడం జరిగింది. అలాగే నియోజకవర్గ ఇన్చార్జ్ గుంటుగా సంపత్ మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా పండుగ కార్యక్రమం నాయకులు కార్యకర్తలతో ఘనంగా జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి రాజన్న సిరిసిల్ల జిల్లా 14 మండలాల నాయకులు కార్యకర్తలకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ కవితక్కన సీఎం చేయడమే ఈ రాష్ట్ర ప్రజల కోరిక అని పాంచ జన్యంతో చేపట్టిన ఉచిత విద్య ఉచిత వైద్యం ఉచిత కరెంటు నాలుగు లక్షల ఉద్యోగాలు సామాజిక న్యాయం అనే అంశాలు ప్రజల్లోకి బలంగా తీసుకుపోతామని కవితక్క సీఎం అయితే మొట్టమొదటి సంతకాలు ఉచిత విద్య పైనే పెడుతుందని,తెలియజేసి ఈ జిల్లా అభివృద్ధి చెందాలంటే ఈ రాష్ట్రం బాగుపడాలంటే అందరికీ అన్ని పథకాలు అందాలంటే కవితక్క సీఎం కావాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి సంకేపల్లి సుమలత సుధాకర్ శర్మ,మద్దుల శ్రీనివాస్ రెడ్డి, కదిరి భాస్కర్ గౌడ్ ,బాయికాడి ఆంజనేయులు మహమ్మద్ షాదుల్లా ,సయ్యద్ జావిద్, అల్లే శంకర్ ,పొందుర్తి ఉమేష్, లింగం లింబాద్రి, ఒరుసు అశోక్, లాల్ మొహమ్మద్ ,మెహబూబ్, నూనె మల్లేష్ యాదవ్ ,కులేరు వినయ్ ,కూర సురేష్, ఎర్ర నరసయ్య, పల్లె బాలయ్య, తోట కనకయ్య ,ఎడ్ల రమేష్ ,మార్వాడి దేవరాజు, బల్యాల భూపతి అన్న, రాజిరెడ్డి ,మోహన్ ,చెరుకుపల్లి శైలజ, కలికోట దేవేంద్ర ,చెరుకుపల్లి రాకేష్ ఎర్ర దేవరాజు కొంపెల్లి విజయ్ బొల్గం సంధ్య ,కదిరి రేణుక ,ఆకారం మల్లవ్వ, ఆకారం పుష్పలత ,హాజీ బాబా, సయ్యద్ రఫీ, సయ్యద్ మౌలానా, సిద్ధు ,గుండి అంజి, ఎంబి యాస్మిన్, ఎండి సహజన ఎండి సత్య, మారేపు అంజమ్మ, గౌరీ గారు సతీష్, ఆకారం సాయి, గౌరిగారి మానస ,శివ, మహేశ్వరి, లక్ష్మి ,సుజాత ,బాలవ ,మల్లేశ్వరి, శివాజీ ,చందు, ప్రభాకర్ రెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు.





## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

### ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వేముల సునీత రాణి

**కోరుట్ల జూన్ 5 ప్రజాతీర్పు**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని కోరుట్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వేముల సునీత రాణి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కోరుట్ల ఏరియా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సునీత రాణి మాట్లాడుతూ చెట్లు మనకు నీడను, స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను అందించే అమూల్యమైన సంపద అని పేర్కొన్నారు. చెట్ల పెంపకాన్ని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఆక్సిజన్ మాస్కులపై ఆధారపడే పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. పెరుగుతున్న కాలుష్యం కారణంగా ప్రజలు క్యాన్సర్, మధుమేహం వంటి వ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.హైదరాబాద్ మరో ఢిల్లీలా కాలుష్య నగరంగా మారకుండా ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటే అలవాటు పెంపొందించుకోవాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో ఆర్ఎంఓ డా. వినోద్ కుమార్, గైనకాలజిస్ట్ డా. చైతన్య సుధా, డా. లక్ష్మీ, ఫార్మసీ ఆఫీసర్ ఉదయ ప్రసాద్, చిరంజీవి, ల్యాబ్ టెక్నీషియన్లు వెంకటేశ్వర్లు, సాజిద్ అలీ, శ్రీధర్, మల్లికార్జున్, హరి, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్స్ సురేందర్, కృష్ణకుమారి, హెడ్ నర్స్ సరిత, వైద్య సిబ్బంది మనోజ్, సంతోష్, వంశి, రమ్య, విక్రమ్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయండి

### డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్.

**బోడుప్పల్ సర్కిల్. జూన్ 5 ( ప్రజాతీర్పు )**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో ఈ నెల 7వ తేదీన జరగనున్న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు.ఉప్పల్ బగాయత్‌లో రూ.99 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) నూతన కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజతో పాటు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం ఉప్పల్ బగాయత్‌లో జరుగుతున్న ఏర్పాట్లను డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నరసింహ రెడ్డి కలిసి పరిశీలించారు. కార్యక్రమానికి సంబంధించిన వేదిక, పార్కింగ్, తాగునీరు, భద్రతా ఏర్పాట్లు, ప్రజా సౌకర్యాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తోందన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఈ కార్యక్రమాలు కీలకమవుతాయని పేర్కొన్నారు.మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం చూపుతోందని అన్నారు. నూతన ఎంఎంసీ కార్యాలయ భవనం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఇలాకాలో మహిళా కార్మికుల అరణ్య రోదన

**మంథని, జూన్ 05 (ప్రజాతీర్పు)**

మంథని ఆర్టీసీలో పని చేస్తున్న దళిత మహిళా కార్మికుల పట్ల ఆర్టీసీ డీఎం అనుసరిస్తున్న నియంత వైఖరిని నిరసిస్తూ శుక్రవారం మంథని బస్టాండ్ గేటు ముందు స్వీపింగ్ కార్మికులు చిప్ప చేత పట్టుకుని ధర్నా నిర్వహించి ప్రయాణికుల వద్ద భిక్షాటన చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్టాండ్‌లో పనిచేస్తున్న దళిత మహిళా కార్మికుల పట్ల వివక్షత చూపుతూ డీఎం నియంతలా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. కార్మికులను ఇష్టానుసారంగా తొలగిస్తూ, మళ్లీ ఇష్టానుసారంగా విధుల్లోకి తీసుకుంటున్నాడని విమర్శించారు. అంత్య పుష్కరాల సందర్భంగా ఒక మహిళా కార్మికురాలిని విధుల్లోకి తీసుకుని పారిశుధ్య పనులు చేయించుకొని, పుష్కరాలు పూర్తికాగానే విధుల నుండి తొలగించారని పేర్కొన్నారు. కార్మికులను ఎందుకు తొలగించారని అడిగితే డీఎం, కాంట్రాక్టర్ ఒకరిపై ఒకరు నెట్టివేస్తూ కార్మికుల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. తమ గోడును చెప్పుకునేందుకు డీఎం వద్దకు వెళ్లిన దళిత మహిళా కార్మికులను కనీసం కలవనీయకుండా సిబ్బందితో గేటు బయటకు పంపించారని అన్నారు. బస్టాండ్ అభివృద్ధి పేరిట లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం, అదే బస్టాండ్‌లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులను తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మంత్రి ఇలాకాలో దళిత మహిళా కార్మికులు అరణ్య రోదనకు గురవడం దౌర్భాగ్యకరమని అన్నారు. మంథని ఆర్టీసీ డిపోలో అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించిన ఆయన, మంత్రి వెంటనే స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్టీసీ ఉన్నతాధికారులు డిపోలో జరుగుతున్న పరిణామాలపై సమగ్ర విచారణ జరిపి, డీఎంపై చర్యలు తీసుకోవడంతో పాటు తొలగించిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్పుల సురేష్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయ్య పాల్గొన్నారు.





## జేబీఎం జిల్లా కోఆర్డినేటర్‌గా దేవి లక్ష్మీ నరసయ్యకు ఘన సన్మానం

**గోదావరిఖని జూన్ 5,(ప్రజాతీర్పు)**

కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ జేబీఎం (జై భీమ్ మూవ్‌మెంట్) పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్‌గా నియమితులైన డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్యను ఆత్మీయ మిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. కన్నాల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు నాయకులు ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుడిగా, ప్రజాసేవ కోసం పోలీస్ ఉద్యోగాన్ని త్యాగం చేసిన డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆరకాల సతీష్, సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు పీసర్ల లక్ష్మణరావు, మా సిమెంట్ ఫ్యాక్టరీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొంకటి ప్రభాకర్, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి సందీప్, యువ నాయకులు దాసరి సాగర్, తాటిపాముల చక్రపాణి, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆశీస్సులతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానన్నారు. తనపై పార్టీ నాయకత్వం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జేబీఎంను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రవీణ్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గూగుల్‌లో మళ్లీ ఉద్యోగాల కోత!

గూగుల్ మళ్లీ ఉద్యోగులను తొలగించింది. గూగుల్ 2022లో కొనుగోలు చేసిన సైబర్ సెక్యూరిటీతో పాటు, క్లౌడ్ డివిజన్, థ్రెట్ ఇంటెలిజెన్స్ గ్రూప్‌లో ఉద్యోగులపై వేటు వేసింది. గత రెండు వారాలుగా ఈ ఉద్యోగాల కోత జరుగుతూనే ఉంది. ఏఐలో పెట్టుబడితో పాటు మెరుగైన లాభాల కోసమే ఉద్యోగులను తగ్గించుకుంటున్నట్టు తెలుస్తున్నది. టెక్ రంగంలో మారుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసుకుని.. సంస్థ అభివృద్ధి కోసమే ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నట్టు గూగుల్ స్పష్టం చేసింది.

## వడ్డేపల్లి ట్యాంక్ బండ్ వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**నర్సంపేట జూన్ 5 (ప్రజా తీర్పు)**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వడ్డేపల్లి ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వడ్డేపల్లి ట్యాంక్ బండ్ వద్ద వృక్షారోపణ మరియు పరిశుభ్రత కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లిఇంటర్నేషనల్ వాకర్స్ 303 గవర్నర్, ప్రొఫెసర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎస్సార్ యూనివర్సిటీ డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ , కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన లిడాక్టర్,, పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చెట్లు మనకు శుద్ధమైన గాలి అందించడమే కాకుండా కాలుష్యాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దాన్ని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అలాగే అవసరం లేని వాహన వినియోగాన్ని తగ్గించి, సాధ్యమైనంత వరకు నడక అలవాటు చేసుకోవడం, ప్రజా రవాణా వినియోగం



పెంచడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని వివరించారు. ఇంధన వినియోగం తగ్గితే గాలి కాలుష్యం కూడా తగ్గి పర్యావరణం పరిశుభ్రంగా ఉంటుందని చెప్పారు. నీటిని వృథా చేయకుండా ఆదా చేయాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, పార్కులు, చెరువులు, వాకింగ్ ట్రాక్ లాంటి ప్రజా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అత్యంత అవసరమని సూచించారు. పరిశుభ్రమైన మరియు హరిత వాతావరణం ఆరోగ్యకరమైన జీవనానికి పునాది అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్.జి.ఎఫ్ (మేజర్ డోనర్ మెంబర్)గా చేరిన గండ్ల సమ్మయ్య ని డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ సన్మానించారు. ఈ సందర్భంగా వాకర్స్ సభ్యులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. అంతేకాకుండా వాకింగ్ ట్రాక్ పై ఉన్న ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు మరియు ఇతర చెత్తను తొలగిస్తూ పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో “శుభ్రత -- హరితత్వం” పై అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గొల్లపల్లి రాజేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆర్.ఎల్.ఈ. శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి సంజీవ రెడ్డి, శ్రీన సాగర్, గండ్ల సమ్మయ్య, కైలాష్ చంద్ అగర్వాల్, మేజీషియన్ శ్రీనివాస్ రెడ్డి, మాధవరావు, చిన్న సరయ్య, జోగారావు, మధు, రమాదేవి, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఐలోని మరియు అనేక మంది వాకర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. “మన చేతుల్లోనే పర్యావరణ భవిష్యత్” అనే సందేశంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.



## శాత్రాజుపల్లి చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు

### కలెక్టర్, మైనింగ్ అధికారికి గ్రామస్థుల ఫిర్యాదు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జూన్ 5:**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామ చెరువులో అనుమతికి మించి మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ గ్రామస్థులు, రైతులు జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా మైనింగ్ అధికారికి శుక్రవారం ఫిర్యాదు చేసి వెంటనే మట్టి తరలింపును నిలిపివేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ శాత్రాజుపల్లి గ్రామ చెరువు నుంచి 1000 క్యూబిక్ మీటర్ల మట్టిని మాత్రమే తరలించేందుకు జగిత్యాలకు చెందిన కాంట్రాక్టర్లు కావటి గంగధర్, బొడ్డుపెల్లి జగన్రాజుకు అనుమతి మంజూరైందని, అయితే గత ఐదు రోజులుగా మూడు పోక్లెయిన్లు, సుమారు 50 టిప్పర్ల సహాయంతో అనుమతికి మించి పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే దాదాపు 10 వేల క్యూబిక్ మీటర్లకు పైగా మట్టిని చెరువు నుంచి తరలించారని, ఇంకా మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయని గ్రామస్థులు పేర్కొన్నారు. దీంతో చెరువులోని నల్లమట్టి పూర్తిగా తొలగిపోయే ప్రమాదం ఉందని, భవిష్యత్తులో గ్రామ ప్రజలు, రైతులకు అవసరమైన మట్టి అందుబాటులో లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనుమతులను ఉల్లంఘించి మట్టి తరలింపునకు పాల్పడుతున్న కాంట్రాక్టర్లపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే చెరువులో జరుగుతున్న మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేసి గ్రామ ప్రజల, రైతుల ప్రయోజనాలను కాపాడాలని జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారిని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, వేములవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గుడిసె సదానందం, మాజీ ఉపసర్పంచ్ లు రేగుల రాజేశం, నల్ల సతీష్ రెడ్డి, మ్యాకల శ్రీనివాస్, గుడిసె అనిల్, శివ శ్రీనివాస్, మ్యాకల కరుణాకర్ తదితరులు ఉన్నారు.



## అరుణాచలేశ్వరుని దర్శించుకుని గిరి ప్రదక్షిణ చేసిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**నర్సంపేట, జూన్ 05, (ప్రజా తీర్పు ప్రతినిధి)**

తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలంలో అరుణాచలేశ్వరుడిని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ కార్యదర్శి నూనె రంజిత్ కుమార్ లు దర్శించుకున్న అనంతరం గిరి ప్రదక్షిణ చేయడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన శివాలయం తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలంలో అరుణాచలేశ్వరుని దర్శించుకోవడం జరిగిందని అనంతరం బీసీ లకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కాలని అరుణాచలంలో ప్రత్యేకమైన 14 కిలోమీటర్ల గిరి ప్రదక్షిణ కూడా చేయడం జరిగిందని డ్యాగల శ్రీనివాస్ అన్నారు. బీసీ ల బలోపేతానికి అనునిత్యం కృషి చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్నకు బీసీ కులాలకు చెందిన వారు కులాలకు అతీతంగా అందరూ కలిసి కట్టుగా ముందుకు వచ్చి బీసీ రిజర్వేషన్ల హక్కుల కోసం పోరాడలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.



## నంచర్ల సర్పంచ్ కు అంగన్వాడీలు వినతి పత్రం అందజేత

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) జూన్ 5**

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ మొత్తం 4131 కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలి. ఈ కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగిస్తూ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేయాలి అంగన్వాడీ కేంద్రాల ఉచిత పూర్వ ప్రాథమిక విద్యావ్యవస్థను బలోపేతం చేయడం ప్రైవేట్ శక్తులు పాఠశాలలు అక్రమ అడ్డుకట్టలను నివారించడం గురించి నంచర్ల గ్రామంలోని గ్రామ సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్ గారికి ఉప సర్పంచ్ గారు ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి గారికి మరియు కాంగ్రెస్ ప్రభుత్వ మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్ గారికి మర్యాదపూర్వకంగా వినతి పత్రం అందించడం జరిగింది పెగడపల్లి మండల సి ఐ టి యు యూనియన్ లీడర్ పి. జయప్రద లేగలమర్రి అంగన్వాడి కేంద్రం టీచర్ నంచర్ల అంగన్వాడి కేంద్రాల సిబ్బంది ఏ ఉమారాణి టీచర్లు ఎల్ అనిత కే పద్మ వెంగలయ పేట అంగన్వాడి అంగన్వాడి టీచర్ వసంత సుగుణ రామ్ బద్దుని పల్లి అంగన్వాడి టీచర్ పుష్పలత మరియు ఆయలు పాల్గొనడం జరిగింది.



## నరిశెట్టి ఆగ్నేసమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట జూన్ 5 (ప్రజా తీర్పు)**

చెన్నారావుపేట మండలంలోని తిమ్మరాయిహపాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నరిశెట్టి కప్పరాజు, బాలస్వామి తల్లి నరిశెట్టి ఆగ్నేసమ్మ మరణించిన విషయం తెలుసుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట గౌరవ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో:- మండల ఎన్నికల కన్వీనర్ అశోక్ యాదవ్.మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్ కుమార్.సర్పంచ్ ధరావత్ రమేష్.మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు కిషోర్.నరేష్ గౌడ్. మంద వెంకన్న గౌడ్ ,వార్డు మెంబర్ లావుడ్య చందూలాల్. గిరిబాబు. రాజు. రాజారావు.కప్పరాజు. సలీం. రాములు. కార్యకర్తలు,పార్టీ నాయకులు. గ్రామ నాయకులు పాల్గొన్నారు..



## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పిలుపు

**ఖానాపూర్,జూన్ 5 (ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఉట్నూర్, పెంబి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉట్నూర్ క్యాంపు కార్యాలయం, పెంబి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణల్లో ఆయన మొక్కలు నాటి, పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని పిలుపునిచ్చారు. అనంతరం పెంబిలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తూ, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రాబోయే వర్షకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇదే క్రమంలో, అటవీ అధికారుల ఆంక్షలకు వ్యతిరేకంగా పెంబి అటవీ శాఖ కార్యాలయం ముందు ఆదివాసీలు చేస్తున్న నిరవధిక దీక్షకు ఎమ్మెల్యే మద్దతు తెలిపారు. కేంద్ర పరిధిలోని అటవీ శాఖ అధికారులు ఆంక్షల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఆదివాసీల హక్కుల కోసం తానే స్వయంగా అధికారులపై పోరాటానికి సిద్ధమని స్పష్టం చేస్తూ, ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి

### సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు

**గోదావరిఖని, జూన్ 5,( ప్రజా తీర్పు)**




సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు కనీసం రూ. 26 వేల వేతనం చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. సీఐటీయూ అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఆర్జీ-1, ఆర్జీ-2 బ్రాంచీల జనరల్ బాడీ సమావేశం గోదావరిఖనిలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యంరావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కనీస వేతనాల పెంపులో శాస్త్రీయత లేదన్నారు. కనీస వేతనాల చట్టం, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, డాక్టర్ ఆక్రాయిడ్ ఫార్ములాను పరిగణనలోకి తీసుకోకుండా 73 షెడ్యూల్ పరిశ్రమలకు సంబంధించిన జీవోలను సవరించి వేతనాలు పెంచినట్లు ప్రకటించడం సరికాదన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే పునఃసమీక్షించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు ప్రాంతాల్లో అమలు చేస్తున్నట్లుగానే రామగుండం రీజియన్‌లోని కాంట్రాక్ట్ కార్మికులకు కూడా ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. కన్వెన్స్ వెహికల్ డ్రైవర్లకు అడాప్ట్ పేమెంట్ చెల్లించడంతో పాటు బెల్ట్ క్లీనింగ్, సేల్ పిక్కింగ్, సివిల్ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులకు స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఏరియాలో ప్రత్యేక ఉన్నతాధికారిని నియమిస్తామని యాజమాన్యం గతంలో హామీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. దీంతో కార్మికుల సమస్యలు పెండింగ్‌లోనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఉన్నతాధికారిని నియమించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో కాంట్రాక్ట్ కార్మికులకు ఓటు హక్కు కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న క్వార్టర్లను వారికి కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శనివారం నుంచి ఆర్జీ-1, ఆర్జీ-2 ప్రాంతాల్లో సంతకాల సేకరణ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం జీఎం కార్యాలయాల ఎదుట భారీ ధర్నాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోరాటాల్లో కార్మికులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో నాయకులు ఇండ్ల ఓదెలు, రాజు, రాజేందర్, రాజేష్, సమ్మయ్య, మధు, శ్రీనివాసాచారి, గట్టయ్య, రమాదేవి, సుధాకర్, కోమల, రోజా, కనకలక్ష్మి, కొమురమ్మ, కుమార్, చంద్రశేఖర్, దేవమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.



## మొదటి పుట్టిన రోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట జూన్ 5 (ప్రజాతీర్పు)**

చెన్నారావుపేట మండలం తిమ్మరాయిహపాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త గోగుల జోష్ - రవళి దంపతుల కుమారుడు రిషిక్ మొదటి పుట్టిన రోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో:- మండలా ఎన్నికల కన్వీనర్ అశోక్ యాదవ్.మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్ కుమార్.సర్పంచ్ ధరావత్ రమేష్ .మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు కిషోర్. నరేష్ గౌడ్. మంద వెంకన్న గౌడ్. వార్డు మెంబర్ లావుడ్య చందూలాల్. గిరిబాబు. రాజు. రాజారావు.కప్పరాజు.సలీం.రాములు. కార్యకర్తలు,పార్టీ నాయకులు.యూత్ నాయకులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు...

## ఫ్రీ బస్సు పథకంతో ఆటో డ్రైవర్లను బలిపీఠం ఎక్కించిన CMరేవంత్ రెడ్డి, వేముల మారయ్య

**( వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) జూన్ 5**



తెలంగాణ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం తీసుకొచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి అనేకమంది ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది ఇప్పటివరకు స్పందించని రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12,000 సంక్షేమ బోర్డు గతంలో పెండింగ్లో ఉన్న అనేక హామీలు మా ప్రభుత్వ సమయంలో అమలు చేస్తానని మాట ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయక,గత ప్రభుత్వంలో అమలులో ఉన్న ఐదు లక్షల ప్రమాద బీమా పథకాన్ని తీసేసి ప్రమాదాలు చనిపోయిన ఆటో డ్రైవర్ల కుటుంబాలను రోడ్డుపాలు చేసిన ఈ దేశంలో మొట్టమొదటి సీఎం రేవంత్ రెడ్డి అని ఈ సందర్భంగా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం డీజిల్ ఎల్పిజి గ్యాస్ సిఎన్జి రేట్లు అధికంగా పెంచి ఆటోడ్రైవర్లను ఆర్థికంగా నడ్డి విచారని ఈ సందర్భంగా తెలిపారు. తక్షణమే పెంచిన డీజిల్ గ్యాస్ పెట్రోల్ పై రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్ తగ్గించి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశాడు.

## పేట ఆర్టీవో కార్యాలయానికి తాళాలు.. వాహనదారుల అవస్థలు

- ఇది ఎక్కడి పాలన..? నెలలు గడుస్తున్నా తెరుచుకోని కార్యాలయం

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 5 (ప్రజా తీర్పు )**



ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అశ్వారావుపేటకు ప్రాంతీయ రవాణా శాఖ (ఆర్టీఏ) కార్యాలయాన్ని మంజూరు చేసిందని, అయితే ప్రస్తుతం ఆ కార్యాలయం నెలల తరబడి మూతపడి ఉండటం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అశ్వారావుపేట మండల బీఆర్ఎస్ పార్టీ ప్రాముఖ్య కీలక మహిళా నాయకురాలు కాసాని నాగ శేషా పద్మ విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం నియోజకవర్గాల పునర్విభజన సమయంలో స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి అప్పటి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కోర్టు, ఆసుపత్రి, ఆర్టీవో కార్యాలయం వంటి సౌకర్యాల కోసం కృషి చేశారని ఆమె పేర్కొన్నారు. ఆ క్రమంలో అశ్వారావుపేటకు మంజూరైన ఆర్టీవో కార్యాలయం ప్రస్తుతం తాళాలు వేసి ఉండటం బాధాకరమన్నారు. కార్యాలయం మూతపడటంతో కొత్త వాహనాల రిజిస్ట్రేషన్లు, డ్రైవింగ్ లైసెన్సులు, పర్మిట్ల వంటి సేవలు నిలిచిపోయాయని, వాహనదారులు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా స్పష్టమైన సమాచారం అందడం లేదని ఆ మె ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు కార్యాలయం పనిచేయక అవసరమైన పత్రాలు పొందలేకపోతుండగా, మరోవైపు తనిఖీల సమయంలో వాహనదారులకు చలానాలు విధించడం అన్యాయమని స్థానికులు వాపోతున్నారని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి వాహనదారులు బలికావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయానికి తాళాలు పడటం పాలకుల వైఫల్యానికి నిదర్శనమని కాసాని నాగ శేషా పద్మ విమర్శించారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి అశ్వారావుపేట ఆర్టీవో కార్యాలయాన్ని పునఃప్రారంభించి వాహనదారుల సమస్యలను పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పార్టీ పెద్దలతో చర్చించి ప్రజల పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు.

# అధిష్ఠానం వద్ద "పాస్ మార్కులు" కొట్టేసిన తాటి వెంకటేశ్వర్లు

సొంత పార్టీలోనే ఈ సీనియర్ నేతకు ఇన్ని కష్టాలా? గులాబీ శ్రేణుల్లో ఉత్కంఠ రేపుతున్న తాజా రాజకీయ పరిణామాలు!

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 5,(ప్రజా తీర్పు )**

అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం ఎటు చూసినా ఒకటే చర్చ.. ఒకటే ఉత్కంఠ..! భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే అత్యంత సీనియర్ నాయకుడిగా, తెలంగాణ రాష్ట్ర తొలి ట్రైకార్ చైర్మన్‌గా ప్రసిద్ధి చెందిన తాటి వెంకటేశ్వర్లు చుట్టూ ఇప్పుడు అశ్వారావుపేట రాజకీయం వేగంగా తిరుగుతోంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన జరుపుతున్న విస్తృత పర్యటనలు, ప్రజా క్షేత్రంలో ఆయనకు లభిస్తున్న ఆదరణ చూసి పేట గులాబీ శ్రేణుల్లో ఎక్కడలేని ఆనందం, ఉత్సాహం వెల్లివిరుస్తున్నాయి. గులాబీ దళపతి కేసీఆర్ వద్ద తాటికి ఫుల్ 'పాస్ మార్కులు' పడ్డాయని, అధిష్ఠానం మొగ్గు ఆయన వైపే ఉందనే జోరుగా ప్రచారం సాగుతుండటంతో నియోజకవర్గ రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారిపోయాయి.

### ఎన్టీఆర్ కాలం నాటి ప్రస్థానం.. ప్రజల మనిషిగా తాటి

ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో తాటి వెంకటేశ్వర్లుకి ఒక ప్రత్యేకమైన చరిత్ర, తనకంటూ ఒక బలమైన మార్కు ఉంది . దివంగత నేత మాజీ సీఎం ఎన్టీ రామారావు కాలం నుంచే ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. దశాబ్దాలుగా ప్రజల మధ్యే ఉంటూ, వారి కష్టసుఖాలను పంచుకుంటూ నాయకుడిగా ఎదిగారు. రాజకీయాల కంటే సేవా దృక్పథానికే ఆయన ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారు. నియోజకవర్గంలో పేద, ధనిక అనే తేడా లేకుండా నూతనా గృహప్రవేశాలు కానీ ఎవ్వరి ఇంట్లోనైనా వివాహాలు జరిగిన స్వయంగా వెళ్లి నూతన వస్త్రాలు పెట్టి ఆశీర్వదించడం ఆయనకు అలవాటు. అలాగే గ్రామాలల్లో దేవుడి కార్యక్రమాలు, గుడి ఉత్సవాలు జరిగితే తన సొంత డబ్బులు ఐదు వేలు నుంచి లక్ష రూపాయలు వరుకు ఇస్తూ.. నిరంతరం సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతూ వస్తున్నారు. ఇలాంటి సేవా గుణమే ఈనాటికీ ఆయన్ను ప్రజల గుండెల్లో నిలిపింది.



### పార్టీ కోసం నిరంతర శ్రమ.. కానీ దక్కుతున్న గౌరవమెంత?

గత అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీలో జాయిన్ అయిన కానుంచి.. జిల్లా వ్యాప్తంగా నేటి వరకు జరిగిన ప్రతి ఒక్క పార్టీ కార్యక్రమంలోనూ తాటి వెంకటేశ్వర్లు అత్యంత చురుకుగా పాల్గొన్నారు. జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కీలక నేతలు, మాజీ ఎంపీ,మంత్రులైన నామా నాగేశ్వరరావు, పువ్వాడ అజయ్ కుమార్ ల పూర్తి సపోర్ట్, ఆశీస్సులు కూడా తాటికే ఉన్నాయనే వాదనలు ఇప్పుడు బలంగా వినిపిస్తున్నాయి. అయితే, ఇంతటి సీనియర్ నాయకుడికి సొంత పార్టీలోనే కొందరు కలిగిస్తున్న ఇబ్బందులు చూస్తుంటే ఎవరికైనా జాలి కలగక మానదు. జిల్లాలో పార్టీ అధికారిక పిలుపులు, కనీస ప్రోటోకాల్స్ కూడా ఆయనకు అందకుండా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. చాలా సందర్భాలలో తాటి వెంకటేశ్వర్లుకి కనీస సమాచారం ఇవ్వకుండా, ఆయన లేకుండానే పార్టీ కార్యక్రమాలను నిర్వహించిన దాఖలాలు ఉన్నాయి. ఒక సీనియర్ నేతకు జరగాల్సిన అవమానం జరుగుతున్నా.. ఆయన అనుచరులు, అభిమానులు లోలోపల తీవ్ర ఆవేదన చెందుతున్నా.. పార్టీ క్రమశిక్షణను దాటకుండా ఎంతో మౌనంగా భరిస్తూ వస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఏనాడూ వెనకడుగు వేయకుండా, పార్టీ కోసం ఒక సామాన్య కార్యకర్తలా తాటి వెంకటేశ్వర్లు జనాల్లోకి దూసుకుపోతుండటం చూసి ప్రజలు ఆయనపై మరింత జాలిని, సానుభూతిని చూపిస్తున్నారు.

### నాకు గ్రూపులు లేవు..కెసిఆర్ నాయకత్వంలో పని చేయడంమే నా లక్ష్యం

ఎన్ని రాజకీయ ఒడిదుడుకులు ఎదురవుతున్నా, ఎంతమంది పక్కన పెట్టాలని చూస్తున్నా తాటి వెంకటేశ్వర్లు సంకల్పం మాత్రం చెదరలేదు. ఆయన గుండెల్లో ఎప్పుడూ గులాబీ జెండానే ఉంది. ఇటీవల ఆయన చేసిన ఒక ప్రకటన కార్యకర్తల్లో మరింత నమ్మకాన్ని పెంచింది నాకు ఎలాంటి గ్రూపులు, వర్గాలు లేవు. నా వర్గం, నా నాయకత్వం ఏదైనా ఉందంటే అది కేవలం కేసీఆర్, నా బాస్ కూడా కేసీఆర్ మాత్రమే. ఆయన నాయకత్వంలోనే నేను నడుస్తాను అని తాటి అత్యంత స్పష్టంగా, తెగేసి చెప్పారు. ఆయనకు పార్టీ మీద, గులాబీ అధినేత మీద ఉన్న ఈ నమ్మకాన్ని చూసే.. ఈనాడైనా సరే.. రేపైనా సరే తాటికి పార్టీలో ఖచ్చితంగా న్యాయం జరుగుతుంది, ఉన్నత భవిష్యత్తు ఉంటుంది' అని ఆయన అభిమానులు, కార్యకర్తలు గట్టిగా నమ్ముతున్నారు. ఈ క్రమశిక్షణ, నిరంతర శ్రమే ఈరోజు అధిష్ఠానం వద్ద తాటి వెంకటేశ్వర్లుకు ప్రత్యేక మార్కులు తెచ్చిపెట్టాయి. అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీలో గులాబీ పరిమళం మరింతగా వెదజల్లేలా, తాటి అభిమానుల్లో కొత్త జోష్ వచ్చేలా ప్రస్తుత పరిస్థితులు కనిపిస్తున్నాయి. మరి అధిష్ఠానం తీసుకున్న ఈ సానుకూల నిర్ణయంతో రానున్న రోజుల్లో అశ్వారావుపేట రాజకీయాల్లో ఎలాంటి మార్పులు రాబోతున్నాయి? ఈ సీనియర్ నాయకుడికి భవిష్యత్తులో ఎలాంటి ఉన్నత పదవులు దక్కబోతున్నాయి? అనేది ఇక వేచి చూడాల్సిందే

# ఘనంగా జరిగిన మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు

**పలుచోట్ల కేక్ కటింగ్‌లు, సేవా కార్యక్రమాలతో అభిమానం చాటుకున్న పార్టీ శ్రేణులు**

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూన్ 5**



చొప్పదండి శాసనసభ్యుడు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు శుక్రవారం నగరంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో కోర్ట్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఆర్‌టీఏ మెంబర్ పడాల రాహుల్, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ పాల్గొని యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ పాల్గొని కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం డీసీసీ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం పార్టీ శ్రేణులు, అభిమానులను కలుసుకునేందుకు డీసీసీ కార్యాలయానికి విచ్చేయగా, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, కొరివి అరుణ్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ముత్యం శంకర్ ఇమ్రాన్ మాట్లాడుతూ డాక్టర్ సత్యం అంకితభావంతో పనిచేసే నాయకుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యమ నాయకునిగా కీలక పాత్ర పోషించారని, విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ రాజకీయ రంగంలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాలలో మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ మల్లికార్జున రాజేందర్ ఎండి తాజ్ కర్ర రాజశేఖర్ పులి ఆంజనేయులుగౌడ్ బానోతు శ్రావణ్ నాయక్ మడుపు మోహన్ వెన్న రాజమల్లయ్య సరిల్ల ప్రసాద్ గుండాటి శ్రీనివాస్ రెడ్డి ఆరేపల్లి రాజేందర్ వెన్నం రజిత రెడ్డి దండి రవీందర్ కర్రె పావని షబానా హసీనా పడాల అజయ్ గౌడ్ ములకల కవిత వంగల విద్యాసాగర్ బషీరుద్దీన్ జీడి రమేష్ మిరాజ్ కుంభాల రాజ్ కుమార్ గోపాల్ రెడ్డి ఉప్పరి విశాల్ జివిఎస్ ఆనంద్ ఫహాద్ అస్తపురం తిరుమల ఎజ్రా మాసూమ్ ఖాన్ మొసర్ల రామ్ రెడ్డి జ్యోతి రెడ్డి జీలకర్ర రమేష్ సోహెల్ గడప శ్రీనివాస్ కుర్ర పోచయ్య హసీనా పెంట శేఖర్ ఈశ్వరి షబానా తదితరులు పాల్గొన్నారు.



# ఖానాపూర్‌లో శాశ్వత కోర్టు భవనానికి స్థల పరిశీలన

**ఖానాపూర్, జూన్ 5 (ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ శివారులో శాశ్వత కోర్టు భవనానికి కేటాయించిన స్థలాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి శ్రీవాణి శుక్రవారం పరిశీలించారు.పట్టణ శివారులోని 110 ఎకరాల ప్రభుత్వ భూమిలో కోర్టు భవన నిర్మాణం కోసం ప్రత్యేకంగా కేటాయించిన 5 ఎకరాల స్థలాన్ని ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ఖానాపూర్‌లో శాశ్వత కోర్టు భవనం నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమయ్యేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఆధునిక వసతులతో కూడిన కోర్టు భవనం అందుబాటులోకి రావడం వల్ల న్యాయవాదులు,న్యాయ సేవల కోసం వచ్చే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించబడతాయని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఖానాపూర్ జూనియర్ సివిల్ జడ్జి, న్యాయ ప్రథమ శ్రేణి మేజిస్ట్రేట్ భావిష్య , అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఆసిఫ్ అలీ , న్యాయవాదులు మంత్రరాజం సురేష్, వెంకట్ మహేంద్ర, కిషోర్ నాయక్, ఖానాపూర్ బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి బాశెట్టి శివ, కార్యవర్గ సభ్యులు జి. నరేంద్రనాథ్, అశోక్, షబ్బీర్ పాషా, వేణు, రవి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో పివి విగ్రహం ఎందుకు ఏర్పాటు చేయరు

**కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు**

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూన్ 5**



ప్రభుత్వ నిధులతో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ, కరీంనగర్ జిల్లా నుండి దేశ ప్రధానిగా ఎదిగి, దేశ గతిని మార్చడంలో, సంస్కరణలో కీలక పాత్ర వహించిన పీవీ నరసింహారావు విగ్రహాన్ని కాంగ్రెస్ సర్కార్ విస్మరించడంపై ఆ పార్టీ ద్వంద్వ నీతి బహిర్గతమైందని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఘాటుగా విమర్శించారు. శుక్రవారం రీంనగర్ లో ఆయన పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో రాజీవ్ విగ్రహం ఏర్పాటు చేసి , కరీంనగర్ జిల్లా ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని 'పీవీ' కి అవమానం చేసేలా కాంగ్రెస్ వ్యవహరించడంపై ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ ధనంతో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తూ, ఇదే జిల్లా గడ్డపై పుట్టి దేశ ప్రధానిగా దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించిన 'భారత రత్న' పి.వి. నరసింహారావు విగ్రహ ఏర్పాటును పక్కన పెట్టడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు పై ఉన్న శ్రద్ధ పీవీ నరసింహారావు విగ్రహ ఏర్పాటుపైకాంగ్రెస్ కు ఎందుకు లేదనీ ఆయన తీవ్రంగా మండిపడ్డారు.రాజీవ్ గాంధీ విగ్రహానికి సర్కార్ నిధులు ఇచ్చి పివి నరసింహారావు విగ్రహం కోసం సర్కార్ నిధులు ఇవ్వకపోవడంలో ఆంతర్యం, అభ్యంతరం ఏంటని ఆయన ధ్వజమెత్తారు.గాంధీలకు ఒక న్యాయం మరొకరి విషయంలో అన్యాయం చేసేలా వ్యవహరించడమే కాంగ్రెస్ సంస్కృతి అన్నారు. కరీంనగర్ జిల్లా నుండి దేశ ప్రధాని స్థాయికి ఎదిగిన పీవీ నరసింహారావుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని, ఇక్కడ పీవీ నరసింహారావు విగ్రహం పెట్టాలని దశాబ్ద కాలంగా డిమాండ్ ఉన్న పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏంటని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ లో ఒకే కుటుంబానికి చెందిన నాయకుల విగ్రహాలు, స్కీమ్ లకు పేర్లు పెట్టడం పరిపాటిగా మారిందన్నారు. తెలంగాణ ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడు అయిన పీవీని విస్మరించడం వెనుక కాంగ్రెస్ 'గాంధీ-నెహ్రూ' కుటుంబ భక్తి స్పష్టంగా కనిపిస్తోందని ఆయన ఈ సందర్భంగా ఘాటుగా వ్యాఖ్యానించారు."దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి రక్షించిన సంస్కర్త, కరీంనగర్ జిల్లా ముద్దుబిడ్డ అయిన పీవీ నరసింహారావును విస్మరించి, ప్రభుత్వ ఖర్చుతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడం కాంగ్రెస్ పక్షపాత వైఖరికి నిదర్శనం అని బోయినపల్లి ప్రవీణ్ రావు ఘాటుగా విమర్శించారు.ఇట్టి కార్యక్రమంలో వెస్ట్ జోన్ అధ్యక్షుడు జాడి బాల్రెడ్డి మాటూరు వెంకటస్వామి కాసం సంతోష్ రుద్ర లక్ష్మణ్ సుమంత్ పిట్టల మధు సుగుణాకర్ రెడ్డి రవీందర్ సత్యనారాయణ లక్ష్మారెడ్డి బాలు ఎలిగేటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా డా.సత్యం శ్రీరంగం పుట్టిన రోజు వేడుకలు

**కూకట్పల్లి, జూన్ 05(ప్రజాతీర్పు)**

కూకట్ పల్లి నియోజకవర్గం శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. సత్యం శ్రీరంగం పుట్టిన రోజును పురస్కరించుకొని కేపిహెచ్బి టెంపుల్ బస్ స్టాప్ లో కేపిహెచ్బి కల్చరల్, వెల్ఫేర్ ఃం స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేష్ శంకర్ గౌడ్ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్ష్యులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో శ్రావణి హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం, పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత గుప్త, శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్‌పర్సన్ శ్రీరంగం ఇందుమతి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ ముఖ్య అతిథిలుగా హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి,కేకే కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కల్వ సుజాత గుప్త మాట్లాడుతూ ప్రజాసేవలో సత్యమన్న మరిన్ని విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మరియు బాలానగర్ డివిజన్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ గజానంద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల మహేష్ గౌడ్, సుంకన్న, ఇమ్ము, నరేష్ ఆధ్వర్యంలలో కేక్ లు కట్ చేసి, పండ్లు పంపిణి చేసి, స్వీట్లు పంచి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో విజయ దుర్గ సెంటర్ లో పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, సీనియర్ మహిళా నాయకురాలు స్వరూప గౌడ్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు గుండ జ్యోతి, విజయ లక్ష్మి, మారుతీ, పొన్నం రజిత, జోజమ్మ, భారతమ్మ, ఏ ఎం సి డైరెక్టర్ ఫణి కుమార్, అరుణ్ గౌడ్, సృంజిత్ గౌడ్, కనకయ్య ముదిరాజ్, పవన్ గాండ్ల, ఆదిత్య, సంధ్య, ప్రణతి, అరవింద, నరేష్, వెంకటేష్, అయుగేందర్, సాగర్, శ్రీశైలం, శంకర్, ఖలీమ్, విశాల్, నవీన్, ప్రశాంత్, లడ్డు, సాయి, పద్మ, శ్వేతా, జల్ల శివ, ప్రభాకర్, మల్లేష్, అమీర్, పాల్, రమేష్ గుప్త, శ్రీకాంత్, కనకరాజు యాదవ్, అరవింద్ గౌడ్, వెంకీ, శ్రీనివాస్, ఖేరా సింగ్, జ్యోతి, శ్రీను, కలికోట మహేష్, గోవింద్, పవన్, పారిశుద్ధ కార్మికులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ సోదరులు, తదిరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**సమతా గ్రంథాలయ ఆవరణలో మొక్కలు నాటిన నిర్వాహకులు**

**ఎన్టిపిసి, జూన్ 5,( ప్రజా తీర్పు):**



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోని సమతా గ్రంథాలయ ఆవరణలో గురువారం మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమతా గ్రంథాలయ నిర్వాహకులు దుర్గం ప్రమీల, నగేష్ తమ కూతురు జోష్ణ శ్రీ చేత మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొక్కలు మనకు ప్రాణవాయువును అందించడంతో పాటు ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే చెట్ల పెంపకాన్ని ఉద్యమంగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెరిగినప్పుడే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.




# కడెం ప్రాజెక్టులో విద్యుత్ ఆపరేటర్ మృతదేహం లభ్యం

**ఖానాపూర్, జూన్ 5(ప్రజా తీర్పు ప్రతినిధి):**

ప్రమాదవశాత్తు నీట మునిగి ఒకరు మృతి చెందిన ఘటన నిర్మల్ జిల్లా కడెం మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ పట్టణానికి చెందిన మంగ శ్రీనివాస్ (45), లక్ష్మణ్ చందా మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రంలో ఆపరేటర్గా పనిచేస్తున్నారు.ఊరువారం ఆయన ఉట్నూర్ నుంచి విధులకు బయలుదేరగా మార్గమధ్యలో కడెం ప్రాజెక్టును చూసేందుకు వెళ్లిన శ్రీనివాస్, అక్కడ ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందాడు.గురువారం ఈ ప్రమాదం జరగగా, శుక్రవారం ఉదయం మృతదేహం లభ్యమైంది.సమాచారం అందుకున్న కడెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నాట్లు తెలిపిన పోలీసులు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా హైడెన్సిటీ ప్లాంటేషన్ కార్యక్రమం

**(వినోద్, ప్రజా తీర్పు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా) జూన్ 05**



ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2026 సందర్భంగా, "ప్రకృతి స్ఫూర్తితో వాతావరణం కోసం, మన భవిష్యత్తు కోసం" అనే ప్రపంచవ్యాప్త థీమ్ కు అనుగుణంగా, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో మేడ్చల్ రిజర్వ్ ఫారెస్ట్ హై డెన్సిటీ ప్లాంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ శాసనసభ సభ్యులు చామకూరా మల్లారెడ్డి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా అటవీ అధికారి వేణుమాధవ రావు, వివిధ మున్సిపల్ చైర్పర్సన్లు, జిల్లా స్థాయి అధికారులు, గీతిక ప్రణయ్ ఎన్జీఓ ప్రతినిధులు మరియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా అతిథులు హై డెన్సిటీ ప్లాంటేషన్లో పాల్గొని, పచ్చదనం పెంపొందించడం మరియు సహజ వనరుల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం రిజర్వ్ ఫారెస్ట్ పర్యావరణ ఆరోగ్యాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల్లో పర్యావరణ బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించబడింది. అదేవిధంగా, అటవీ సంరక్షణ, అటవీ అభివృద్ధి, వృక్షారోపణ, జీవవైవిధ్య పరిరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణ రంగాలలో శాఖ చేపట్టిన కార్యక్రమాలను ప్రతిబింబించేలా ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. జిల్లాలో అభివృద్ధి చేసిన వివిధ అర్బన్ ఫారెస్ట్ పార్కుల విశేషాలను, నగర పర్యావరణ పరిరక్షణలో వాటి పాత్రను మరియు ప్రజలకు అందిస్తున్న హరిత విహార వనాలను ఈ ప్రదర్శనలో ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజల్లో అవగాహన కల్పించడం మరియు హరిత కార్యక్రమాలలో చురుకైన భాగస్వామ్యం కనబరిచిన ఎన్జీఓ సభ్యులు మరియు స్వచ్ఛంద కార్యకర్తలకు ప్రజా ప్రతినిధులు మరియు జిల్లా అధికారులు ప్రశంసా పత్రాలు అందజేశారు. అటవీ సంరక్షణ, పచ్చదనం విస్తరణ, అర్బన్ ఫారెస్ట్ పార్కుల అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో అటవీ శాఖ చేస్తున్న కృషిని అతిథులు ప్రశంసించారు. వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కొని, భావితరాలకు సహజ వనరులను పరిరక్షించాలంటే సమిష్టి కృషి మరియు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని వారు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి మరియు మరింత పచ్చని, పరిశుభ్రమైన, వాతావరణ అనుకూల భవిష్యత్తు నిర్మాణం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలనే సంకల్పంతో కార్యక్రమం ముగిసింది.

# గుండారెడ్డిపల్లిలో ప్రత్యేక గ్రామసభ

**మొక్కలు నాటిన సర్పంచ్, గ్రామస్తులు**

**కోహెడ జూన్ 5 (ప్రజాతీర్పు)**



పర్యావరణ దినోత్సవశీ సందర్భంగా సిద్దిపేట జిల్లా కోహెడ మండలం గుండారెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ పిల్లి బాబు అధ్యక్షతన శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో పర్యావరణ పరిరక్షణ పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకం తగ్గింపు, రైతులు వరి కొయ్య కాళ్ళు కాలబెట్టకుండా అవగాహన కలిగించడం జరిగింది. గ్రామ సభ అనంతరం డంపింగ్ యార్డ్ వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్యామకూర సురేందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ మాజీ సర్పంచ్ సుతారి కనుక రాజ్ మాజీ కోఆప్షన్ సభ్యులు సింగిరాల కనకయ్య వంగ ఉమా దేవి ఓరుగంటి నిర్మల ఆశ వర్కర్స్ గుడిపాక రేణుక గుజ్జు జ్యోత్స్న మాజీ వార్డు సభ్యులు గోవిందు వేణు గోవిందు భాస్కర్ మేట్ గుడిపాక శంకర్ పొడిశెట్టి మల్లికార్జున్ నక్క రమేష్ నక్క మహేందర్ నాగల్ల రాజిరెడ్డి మొగిలి మల్లయ్య గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020